సాక్షి 24|7
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం
13-8-2017

నెల్లూరులో నయా జోష్



సాక్షి మెగా ఆటో షోలో కొలువుదీరిన వివిధ మోడళ్ల కార్లు, టెస్ట్ డ్రైవ్ చేస్తున్న కలెక్టర్ ముత్యాలరాజు

నెల్లూరు నగరంలోని వీఆర్సీ మైదానంలో ఏర్పాటు చేసిన 'సాక్షి' మెగా ఆటో షో కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రదర్శనను తిలకించేందుకు.. నచ్చిన వాహనాలను కొనుగోలు చేసేందుకు అనేకమంది కుటుంబ సభ్యులతో తరలివచ్చారు. రెండు రోజులపాటు నిర్వహించే ప్రదర్శనను కలెక్టర్ రేవు ముత్యాలరావు శనివారం ప్రారంభించారు. వివిధ కంపెనీల కార్లు, బైక్‌ల ప్రదర్శన ఆదివారం కూడా కొనసాగుతుంది.

- 'సాక్షి' మెగా ఆటో షోకు విశేష స్పందన
- వీఆర్సీ గ్రౌండ్‌లో సందర్శకుల కోలాహలం
- నేడూ కొనసాగనున్న ప్రదర్శన

8, 9 లో

అవినీతి అధికారులపై దృష్టి పెట్టండి

- ఏసీబీ డైరెక్టర్ జనరల్ ఠాకూర్



7 లో

ప్రయాణంపై అధనం


ప్రయాణికులతో కిటకిటలాడిన నెల్లూరు బస్ కాంప్లెక్స్

- బస్సుల్లో చార్జీల బాదుడు
- 100 శాతం పెంచిన ప్రైవేట్ ఆపరేటర్లు
- 50 శాతం భారం మోపుతున్న ఆర్టీసీ
- నాలుగు రోజులపాటు వరుస సెలవులే కారణం

నెల్లూరు (టౌన్) :

నాలుగు రోజులపాటు వరుస సెలవులు రావడంతో బస్సు ప్రయాణం నరకప్రాయంగా మారింది. ప్రయాణికుల తాకిడి పెరగడంతో ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు చార్జీలను అమాంతం పెంచేశాయి. నాన్ ఏసీ బస్సుల్లో చార్జీలను రెట్టింపు చేశారు. ఏసీ సర్వీసుల్లో అంతకు మించి వసూలు చేస్తున్నారు. ప్రజారవాణాలో ప్రధాన భూమిక పోషించే ఆర్టీసీ సైతం

- మిగతా 2లో..

108వాహనంలో ప్రసవం

సంగం : పురిటి నొప్పులతో ఆస్పత్రికి వెళ్తున్న నిండు గర్భిణి 108 వాహనంలో ప్రసవించిన ఘటన శనివారం సిద్దీపురం వద్ద చోటుచేసుకుంది. మండలంలోని జంగాల కండ్రిక గ్రామానికి చెందిన సీహెచ్ వెంకటరమణమ్మ నిండు గర్భిణి. ఉదయం పురిటి నొప్పులు అధికం కావడంతో 108 వాహనంలో ఆమెను నెల్లూరులోని ఆస్పత్రికి తరలిస్తున్నారు. ఈ క్రమంలో సిద్దీపురానికి వచ్చేసరికి ఆమెకు నొప్పులు అధికమయ్యాయి. దీంతో ఈఎన్‌టీ రమేష్ మార్గమధ్యంలోనే మహిళకు పురుడు పోశారు. సులువుగా ప్రసవం జరగడంతో ఆ గర్భిణి ఊపిరి పీల్చుకుంది.

ప్రయాణంపై అధనం

▶ మొదటి పేజీ తరువాయి

తానేమీ తక్కువ కాదన్నట్టుగా దూరప్రాంత సర్వీసుల్లో చార్జీలను 50 శాతం పెంచింది. ఈనెల 12 నుంచి 15 వరకు వరుస సెలవులు రావడంతో దూరప్రాంతాల్లో ఉంటున్నవారు స్వగ్రామాలకు వచ్చేందుకు క్యూ కట్టారు. దీనిని ఆసరా చేసుకుని అటు ప్రైవేట్ ఆపరేటర్లు, ఇటు ఆర్టీసీ చార్జీల రూపంలో ప్రయాణికులను బాదేస్తున్నాయి. నెల్లూరు నుంచి ఇతర దూర ప్రాంతాలకు.. ఇతర ప్రాంతాల నుంచి నెల్లూరుకు ప్రయాణికుల్ని చేరవేసే బస్సుల్లో శుక్ర, శని, మంగళ, బుధవారాల్లో సీట్లు ఫుల్ అయ్యాయి. నెల్లూరు నుంచి 70 వరకు ప్రైవేట్ బస్సులు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, విశాఖ నగరాలకు ప్రయాణిస్తున్నాయి. ఇవికాకుండా విజయవాడ, గుంటూరు, వైజాగ్ నగరాల నుంచి చెన్నై, బెంగళూరుకు నెల్లూరు మీదుగా పెద్ద సంఖ్యలో ప్రైవేటు బస్సులు నడుస్తున్నాయి.

ఆర్టీసీలోనూ 50 శాతం పెంపు

వరుస సెలవులను పురస్కరించుకుని ఆర్టీసీ దూరప్రాంత బస్సుల్లో సాధారణ టికెట్ చార్జీపై 50 శాతం అదనంగా వసూలు చేస్తోంది. శుక్ర, శనివారాల్లో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల నుంచి ఆర్టీసీ 34 స్పెషల్ బస్సులు నడిపింది. ఈనెల 15న నెల్లూరు నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలకు 30 బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. వీటిలో కొన్ని ఆ నగరాలకు రెగ్యులర్ సర్వీసులున్నా.. వాటిని స్పెషల్ బస్సుల పేరుతో 50 శాతం అదనంగా వసూలు చేయనున్నారు.

నాన్ ఏసీ ప్రైవేట్ బస్సుల్లో ఇలా

సర్వీస్	సాధారణ చార్జీ	పెంచిన చార్జీ
హైదరాబాద్-నెల్లూరు	రూ.560	రూ.1,100
బెంగళూరు-నెల్లూరు	రూ.600	రూ.1,200
విశాఖ-నెల్లూరు	రూ.1,000	రూ.2,000

ప్రైవేట్ ఏసీ బస్ చార్జీలు

సర్వీస్	సాధారణ చార్జీ	పెంచిన చార్జీ
హైదరాబాద్-నెల్లూరు	రూ.900	రూ.1,850
బెంగళూరు-నెల్లూరు	రూ.700	రూ.1,500
విశాఖ-నెల్లూరు	రూ.1,200	రూ.2,200

ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నాం

అధిక చార్జీల వసూళ్ల నిరోధానికి రెండు బృందాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నాం. శనివారం రాత్రి 9 నుంచి 12 గంటల వరకు, ఆదివారం తెల్లవారుజామున 4 నుంచి ఉదయం 8గంటల వరకు తనిఖీలు చేపడుతున్నాం. అధిక చార్జీలు వసూలు చేసినట్టు తేలితే సదరు బస్సుల యాజమాన్యాలపై కేసులు నమోదు చేసి సీజ్ చేస్తాం. ఈ తనిఖీలు ఈనెల 16వ తేదీ వరకు ఉంటాయి.

– ఎస్.శివరామ్ ప్రసాద్, ఉప రవాణా కమిషనర్, నెల్లూరు

పోలీసుల అదుపులో పంటర్లు

పొదలకూరు : పొదలకూరు ప్రాంతంలోని పంటర్లను శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా తెలిసింది. పొదలకూరులో సుమారు 16 మంది పంటర్లను పోలీసులు గుర్తించినట్టు సమాచారం. ఎస్పీ పీహెచ్‌డీ రామ కృష్ణ ఆదేశాలతో పోలీసులు ఆరుగురు పంటర్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలిసింది. మిగిలిన వారి కోసం గాలిస్తున్నారు. ఈ ప్రాంతానికి చెందిన క్రికెట్ బుకీ శ్యాంప్రసాద్‌కు అనుచరులుగా ఉన్న ఒకరిద్దరు పరారీలో ఉన్నట్టు సమాచారం.

సిలికా లారీ స్వాధీనం

బీవీపాళెం(తడ): చిల్లకూరు మండలం చింతవరం నుంచి చెన్నైకు సిలికాను తరలిస్తున్న లారీని బీవీపాళెం చెక్‌పోస్టు రవాణా శాఖ అధికారులు శుక్రవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. అధిక లోడుతో వెళ్తుండడంతో పట్టుకున్నట్లు రవాణాశాఖ అధికారులు తెలిపారు. అలాగే అనుమతి లేకుండా తిరుగుతున్న మరో రెండు లారీలను ఎంవీఐ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం సీజ్ చేశారు.

52 మద్యం బాటిళ్ల పట్టివేత

తడ: తడకండ్రిగ పంచాయతీ పరిధిలోని మదీనా కాలనీలో మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్న టీ మురళిని శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద 52 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రాత్రి మురళీ తన ఇంట్లో పంక్షన్ ఉందని చెప్పి పలు దుకాణాల్లో మద్యం బాటిళ్లు కొనుగోలు చేశాడు. పంక్షన్‌లో మిగిలిన మద్యం బాటిళ్లను మద్యం మత్తులో అమ్ముతుండగా పోలీసులు పట్టుకున్నారు.

భార్యపై భర్త దాడి

మినగల్లు (బుచ్చిరెడ్డిపాళెం) : నగదు విషయమై భార్యపై భర్త దాడిచేసి గాయపరిచిన ఘటన మండలంలోని మినగల్లులో శనివారం చోటు చేసుకుంది. మినగల్లుకు చెందిన రమేష్ ఇంటి ముందు భార్య మస్తానమ్మ బంధువులకు చెందిన స్థలం ఉంది. ఇటీవల దానిని బంధువులు విక్రయించగా, అందులో తనకు కూడా నగదు ఇప్పించమని భార్యను కోరాడు. మనకు నగదు ఎందుకు ఇస్తారని మస్తానమ్మ తెలపడంతో రమేష్ మద్యం సేవించి ఇంటికి వచ్చి ఇంట్లో ఉన్న కత్తెర బ్లేడుతో ఎడమభుజంపై కోశాడు. గమనించిన కుటుంబసభ్యులు మస్తానమ్మను బుచ్చిరెడ్డిపాళెం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మోటార్ సైకిల్, లారీ ఢీ - యువకుడి దుర్మరణం




లారీ కింద ఇరుక్కుపోయిన బైక్ (ఇన్‌సెట్‌లో) పుల్లయ్య(ఫైల్) ఘటనా స్థలంలో పుల్లయ్య మృతదేహం

దొరవారిసత్రం: మోటారుసైకిల్‌ను లారీ అతివేగంగా ఢీకొనడంతో యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన నేతాజీనగర్ వద్ద శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు..ఓజిలి మండలం గుర్రంకొండ ఎస్సీ కాలనీకి చెందిన పుల్లయ్య(26) మోటారుసైకిల్‌పై సూళ్లూరుపేటకు వెళ్లాడు. పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా నేతాజీనగర్ వద్ద రోడ్డుపై నిలిపి ఉన్న ఆటోను తప్పించుకుని వెళ్తున్న సమయంలో వెనుకగా వేగంగా వస్తున్న లారీ అదుపుతప్పి మోటారు సైకిల్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో పుల్లయ్య తలకు బలమైన గాయమండంతో ప్రమాద స్థలంలోని దుర్మరణం చెందాడు. బైక్ లారీ వెనుక టైర్ల కింద ఇరుక్కుపోయింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఎస్సై సీహెచ్ కోటిరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లేయి నాన్నా.. అప్పలు కావాలి

- రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన తండ్రి
- మృతదేహం వద్ద చిన్నారుల రోదన



విషాద వదనంతో మస్తాన్ పిల్లలు (ఇన్‌సెట్‌లో) మస్తాన్(ఫైల్)

నిండలి(బాలాయపల్లి): నిండలికి చెందిన మద్దూరు మస్తాన్ బోగోలు మండలం కోవూరుపల్లి సమీపంలో శుక్రవారం బైక్ అదుపుతప్పిన ఘటనలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన విషయం తెలిసిందే. మస్తాన్ గూడూరు రైల్వేస్టేషన్‌లో టీ, కాఫీ విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజూలాగే స్టేషన్‌కు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరిన మస్తాన్ స్నేహితుడితో కలిసి సింగరాయకొండకు బైక్‌పై వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో బైక్ అదుపుతప్పడంతో మృత్యవాత పడ్డాడు. శనివారం మృతదేహం నిండలికి చేరుకోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తండ్రి మృతదేహం వద్ద చిన్నారులైన మనీషా, మనో, మణేష్ లే నాన్నా అప్పలు కావాలంటూ రోదించడం స్థానికులను కలిచివేసింది. తండ్రిని కోల్పోయిన తన బిడ్డలకు ఇక దిక్కు ఎవరని విలపిస్తూ భార్య ఉష స్పృహ కోల్పోయింది.

మద్యం మత్తులో వ్యక్తి వీరంగం

వెంకటాచలం: మద్యం మత్తులో ఓ వ్యక్తి వెంకటాచలంలోని రైల్వేగేటు వద్ద శనివారం సాయంత్రం వీరంగం సృష్టించాడు. చెముడుగుంట పంచాయతీ నక్కలకాలనీ ప్రాంతానికి చెందిన వ్యక్తి సాయంత్రం పూటుగా మద్యం సేవించాడు. వెంకటాచలం రైల్వేగేటు వద్దకు వచ్చి తొలుత రోడ్డుపై నిలబడ్డాడు. రైల్వే సిబ్బంది వెళ్లాలని సూచిండంతో సమీపంలో ఆగిఉన్న గూడ్సురైలు వద్దకు వెళ్లి పట్టాలపై నిలబడి రైలు పోనీయాలని వీరంగం సృష్టించాడు. దీంతో రైల్వే సిబ్బంది పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. పోలీసులు వస్తారని తెలుసుకున్న సదరు వ్యక్తి నేరుగా రైలు పట్టాలపై కంటేపల్లి రైల్వేగేటు వైపు వెళ్లాడు. పోలీసులు అక్కడకు చేరుకుని చుట్టుపక్కలా వెతికినా కనిపించకపోవడంతో వెళ్లిపోయారు.

విష గుళికలు మింగి యువకుడి ఆత్మహత్య



మృతి చెందిన అంకయ్య

మనుబోలు: విష గుళికలు మింగి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కట్టువపల్లిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు..కట్టువపల్లి సమీపంలో సాగు చేస్తున్న రొయ్యల గుంటల వద్ద ఇండ్ల పోలమ్మ, కుమారుడు ఇండ్ల అంకయ్య (18) కాపలాగా ఉంటున్నారు. శనివారం హెయిర్ కటింగ్ చేయించుకువస్తానని తల్లి వద్ద రూ.200 తీసుకెళ్లిన అంకయ్య పూటుగా మద్యం సేవించి ఇంటికి రావడంతో తల్లి మందలించింది. దీంతో మనస్థాపం చెందిన అంకయ్య విష గుళికలు మింగి అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్తంభం విరిగిపడి లైన్‌మెన్ మృతి

ఉదయగిరి: విద్యుత్ స్తంభం ఎక్కుతుండగా అది కూలిపోయి లైన్‌మెన్ మృతి చెందిన ఘటన మండలంలోని యర్రబల్లికుంటలో శనివారం చోటు చేసుకుంది. వివరాలు.. మర్రిపాడు మండలం తిమ్మాయపాళేనికి చెందిన యూ ఆంజనేయులు(27) ఉదయగిరి సబ్‌స్టేషన్‌లో జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. శనివారం యర్రబల్లికుంటలో విద్యుత్ లైన్ సరిచేసేందుకు స్తంభం ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు అది కూలిపోయింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆంజనేయులను స్థానికులు 108 వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

బంగారు గొలుసు చోరీపై ఫిర్యాదు

నెల్లూరు సిటీ: కళాశాల నుంచి ఇంటికి వెళ్తున్న సమయంలో మెడలోని గొలుసును గుర్తుతెలియని వ్యక్తి అపహరించుకెళ్లినట్లు ఓ విద్యార్థిని శనివారం ఐదో నగర పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాలు.. నగరంలోని పుట్టవీధి సమీపంలో నివాసం ఉంటున్న వెంకట శ్రీనివాసులు కుమార్తె పుష్పాంజలి వీఆర్సీ కళాశాలలో బీఎస్సీ రెండో సంవత్సరం చదువుతోంది. శుక్రవారం కళాశాల నుంచి ఇంటికి బయలుదేరిన పుష్పాంజలి సరస్వతీనగర్ ఒకటో వీధిలో నడిచి పోతుండగా గుర్తుతెలియని వ్యక్తి అడ్రస్సు అడుగుతున్నట్లు నటిస్తూ మెడలోని 10 గ్రాముల బంగారు గొలుసును లాకెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఐదో నగర ఎస్సై విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముంచిన రొయ్యల వ్యాపారిపై చర్యలు తీసుకోవాలి

- న్యాయం చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యం
- రొయ్యల రైతుల ప్రతినిధి కాకుటూరు లక్ష్మణ్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రొయ్యల రైతుల ప్రతినిధి లక్ష్మణ్‌రెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): రొయ్యల రైతులను ముంచిన నెల్లూరు బాలాజీ నగర్‌కు చెందిన వ్యాపారి కోట కిరణ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని రొయ్యల రైతుల ప్రతినిధి లక్ష్మణ్‌రెడ్డి కోరారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట కిరణ్‌కుమార్ ఏడేనిమిదేళ్లుగా రొయ్యల వ్యాపారం చేస్తున్నాడని తెలిపారు. రొయ్యలను కొనుగోలు చేసిన వెంటనే నగదు చెల్లించే ఆయన నాలుగు నెలలుగా చెల్లించకుండా తప్పించుకు తిరుగుతున్నాడని వాపోయాడు. పోలంరాజుగుంటకు చెందిన కోడూరు రవీంద్ర రెడ్డికి రూ.47 లక్షలు, భీమవరం రైతు శ్రీహరికి రూ.85 లక్షలు, కోట మండలం పల్లపర్తి సురేష్‌కు రూ.1. 20 కోట్లు,నాయడుపేట భాస్కర్‌రెడ్డికి రూ.54 లక్షల వంతున బాకీ ఉన్నాడని తెలిపారు. కొందరికి చెక్కులు ఇచ్చినా చెల్లలేదని చెప్పారు. రొయ్యల వ్యాపారి మోసంపై గత నెల 28వ తేదీ ఎస్పీని కలిసి అర్జీలు ఇవ్వగా కేసు నమోదు చేయమని ఆరో నగర పోలీసులను ఆదేశించారని వివరించారు. కిరణ్ ఏజెంట్‌ను విచారించిన పోలీసులు రొయ్యలను ఏ కంపెనీకి ఇచ్చింది రికార్డు చేసినట్లు తెలిపారు. ఆ తరువాత సీఐకు ఫోన్ చేసి షిర్డీలో ఉన్నానని, రెండు రోజుల్లో వస్తానని చెప్పిన కిరణ్ ఇప్పటి వరకు కనిపించలేదన్నారు. పోలీసులు కాలయాపన చేయడంతో కేసులో ఎటువంటి పురోగతి లేదన్నారు. రొయ్యల మేతలు, మందులు, కెమికల్స్ ఇచ్చిన వారికి అప్పులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు విచారించి రొయ్యల రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రొయ్యల రైతులు ఈశ్వరరెడ్డి, అంబటి వెంకటకృష్ణారెడ్డి, వంశీకృష్ణ, కట్టంరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి , మోహన్, సురేష్ పాల్గొన్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | ఆదివారం | ఆగస్టు | 13 | 2017
సాక్షి

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆకస్మిక ధనలాభం. ప్రముఖులతో పరిచయాలు. సన్మానయోగం. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

వృషభం: పనుల్లో అవాంతరాలు. రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.



మిథునం: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వస్తు లాభాలు. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

సింహం: ఆదాయానికి మించిన ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవచింతన. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కన్య: ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్యభంగం. శ్రమాధిక్యం. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలలో ఒడిదుడుకులు. ఉద్యోగమార్పులు.

తుల: వ్యవహారాలలో విజయం. ఆప్తుల కలయిక. విందువినోదాలు. ఆర్థిక వ్యవహారాలలో పురోగతి. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి.

వృశ్చికం: ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. విలువైన సమాచారం. శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

మకరం: ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. ఖర్చులు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: కొత్త విషయాలు తెలుస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. విందువినోదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.

మీనం: మిత్రులతో విభేదాలు. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

వర్షంలో ఫోన్ తడిస్తే..



నెల్లూరు(క్రైమ్): మనిషి దైనందిన జీవనంలో మొబైల్ ఫోన్ నిత్యావసరంగా మారింది. నేటి ఆధునిక సమాజంలో మనిషి భోజనం చేయకుండా ఉండొచ్చేమో గానీ మొబైల్ ఫోన్ లేకుండా పది నిమిషాలు కూడా ఉండలేని పరిస్థితి నెలకొంది. బయటకు వెళ్లిన సమయంలో వర్షం వస్తే మన వెంట ఉండే మొబైల్ ఫోన్ తడిచి పాడయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వర్షంలో బయటకు వెళ్లేవారు మొబైల్ ఫోన్ విషయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాల్సిఉంది. పొరపాటున మొబైల్ ఫోను తడిస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? స్మార్ట్ ఫోన్‌ను ఎలా శుభ్రం చేసుకోవాలి తదితర ప్రశ్నలకు నిపుణుల సూచనలు తెలుసుకొందాం.

రక్షణ కవచాల ఏర్పాటు తప్పనిసరి

వర్షాకాలం బయటకు వెళ్లే సమయంలో వర్షానికి మొబైల్ ఫోన్ తడవకుండా ఉండేందుకు ఫోనుకు రక్షణ కవచాలను(సెల్ కవర్స్) ఏర్పాటు చేసుకోవాలి. వర్షంలో బయలుదేరాల్సి వస్తే సెల్ స్విచ్‌ఆఫ్ చేయడం ఉత్తమం. వర్షంలో తడిస్తే సెల్‌ఫోన్‌ను ఆన్ చేయకుండా చార్జింగ్ పెట్టరాదు.

డివైజ్ పనితీరు చెక్ చేసుకోవాలి

- వర్షానికి మొబైల్ ఫోన్ తడిచినట్లు భావిస్తే మీ డివైజ్ పనితీరు ఎలా ఉందో తొలుత చెక్ చేసుకోవాలి.
- ఈ సందర్భంలో కీ ప్యాడ్ ఉన్న మొబైల్ అయితే బటన్‌లను ఎక్కువగా ప్రెస్ చేయరాదు. అనంతరం మొబైల్ ఫోన్ నుంచి బ్యాటరీని వేరుచేయండి. ఇలా చేయడం వల్ల షార్ట్ సర్క్యూట్ బెడద తప్పుతుంది.
- కీ ప్యాడ్ ప్యానల్‌ను వేరుచేయడం, ఫోన్‌లోని సిమ్, మెమొరీ కార్డులను వేడిచేసి పొడి టవల్ తీసుకొని తడి ఉన్న ప్రదేశాన్ని డ్రై చేయాలి.
- తడి అయిన ప్రదేశం పొడి బారిన అనంతరం ఫోన్‌ను 24 గంటలపాటు బిగుతైన ఎయిర్ కంటైనర్‌లో ఉంచాలి. ఫోన్ పూర్తిగా ఆరినట్లు అనిపిస్తే బ్యాటరీని జత చేసి స్విచ్‌ఆన్ చేయాలి.

స్మార్ట్ ఫోన్ విషయంలో..

- స్మార్ట్‌ఫోన్ స్క్రీన్‌పై తడి కనిపిస్తే ముందుగా స్విచ్‌ఆఫ్ చేయాలి.
- బ్యాటరీ, మెమొరీ కార్డు, సిమ్‌కార్డులను వేరు చేయాలి.
- మొదట బ్యాటరీని ఆరబెట్టాలి.
- కంప్యూటర్, టీవీలకు సమీపంలో తడిచిన సెల్‌ఫోన్‌ను ఉంచరాదు.
- స్పీకర్లు, రిసీవర్లలోకి నీరు వెళ్లే అవకాశం ఉంటుంది.
- వీటిలో తడి పూర్తిగా ఆరిన అనంతరమే బ్యాటరీని జతచేయాలి.
- వర్షంలో సెల్‌ఫోన్‌తో ప్రయాణిస్తుంటే ఫోన్ స్విచ్‌ఆఫ్ చేయడం ఉత్తమం.
- ఫోన్ కవర్లు మార్కెట్‌లో రూ.10 నుంచి రూ.200 వరకూ లభిస్తున్నాయి.

టచ్ స్క్రీన్ విషయంలో అప్రమత్తత అవసరం

- స్మార్ట్ ఫోన్/టాబ్లెట్ పీసీలను ఉపయోగించేవారు తరచూ స్క్రీన్ క్లీనింగ్ విషయంలో అప్రమత్తత పాటించాల్సి ఉంది. లేకుంటే టచ్ స్క్రీన్ మన్నిక కోల్పోయే ప్రమాదం ఉంది.
- స్క్రీన్‌ను శుభ్రం చేసేందుకు డిస్టిల్డ్ వాటర్ లేదా వైట్ వెనిగర్‌ను ఉపయోగించాలి. లేనిపక్షంలో క్లీనింగ్ కిట్‌తో వచ్చిన సొల్యూషన్‌ను వినియోగించవచ్చు.
- స్క్రీన్ శుభ్రపరిచేందుకు కఠిన రసాయనాలు, ఆల్కహాల్ ఆధారిత క్లీనర్లను ఉపయోగించరాదు.
- స్క్రీన్ శుభ్రం చేసేందుకు మైక్రోఫైబర్ క్లాత్‌ను మాత్రమే వాడితే మంచిది. ఇవి మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.
- స్క్రీన్ క్లీనింగ్ భాగంలో గరుకు బట్టలు, పేపర్ టవల్స్, టిష్యూ పేపర్స్ వంటి వాటిని ఉపయోగించకండి. చేతులతో స్క్రీన్‌పై బలంగా రాపిడి చేయరాదు. వీటిని ఉపయోగించినట్లయితే స్క్రీన్‌పై గీతలు పడే అవకాశం.

15న సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన

నెల్లూరు (బృందావనం) : శ్రావణ మాసం ఆఖరి మంగళవారం సందర్భంగా ఈ నెల 15న నవాబుపేటలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామివారి ఆలయంలో సాయంత్రం 5 గంటలకు సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి అధ్యక్ష, కార్యదర్శులు గుడ్లదొన వాసుదేవరావు, ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్ శనివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎంసెట్, నీట్‌లో ప్రతిభచాటి వైద్యవిద్యలో ప్రవేశార్హత పొందిన బ్రాహ్మణ విద్యార్థులను నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సత్కరిస్తారని తెలిపారు. జిల్లా సమితి యువజన విభాగం, మహిళా విభాగం సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కండలేరులో 3.890 టీఎంసీలు

రాపూరు : కండలేరు జలాశయంలో శనివారానికి 3.890 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు కండలేరు జలాశయం ఈఈ సురేష్ తెలిపారు. సత్యసాయిగంగ కాలువకు 235 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్‌కు 10 క్యూసెక్కుల వంతున నీరు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నెల్లూరు వాతావరణం

గరిష్ఠం: 36.3°/ కనిష్ఠం: 26.5°

నేడు
చిరుజల్లులు కురిసే అవకాశం.
గాలులు వీచే అవకాశం.
ఉదయం వేడిగా ఉంటుంది. ఆకాశం
గరిష్ఠం: 36 సీ, కనిష్ఠం: 27 సీ.

సోమవారం
గాలులు వీచే అవకాశం.
వర్షం కురిసే అవకాశం
ఉదయం ఆహ్లాదంగా ఉంటుంది.
గరిష్ఠం: 33 సీ, కనిష్ఠం: 25 సీ.

మంగళవారం
చిరుజల్లులు కురిసే అవకాశం.
ఉదయం ఆహ్లాదంగా ఉంటుంది.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్ఠం: 33 సీ, కనిష్ఠం: 25 సీ

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలికి ఉంది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు
ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

నెల్లూరు బులియన్

24 క్యారెట్ల బంగారం
ఒక గ్రామ్ రూ.3,007
22 క్యారెట్ల బంగారం
ఒక గ్రామ్ రూ.2,784
వెండి కిలో రూ.40,250
వెండి గ్రాము రిటైల్ ధర రూ.42.10

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	* 88
లేయర్	* 79
బ్రాయిలర్ చికెన్	*146
స్కిన్‌లెస్ చికెన్	* 170
లేయర్ చికెన్	* 134

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	600	1400	300
గూడూరు	600–800	900–1400	300–600

వాతావరణం

సబ్ హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం, బిహార్ సరిహద్దు ప్రాంతాలు, తూర్పు ఉత్తరప్రదేశ్ పర్వత ప్రాంతాలు, అస్సాం, మేఘాలయాలల్లో తీవ్రస్థాయిలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. జార్ఖండ్, మిగిలిన ఈశాన్య రాష్ట్రాలు, ఒడిశా, తమిళనాడు, చత్తీస్‌గఢ్, కొంకణ్ గోవాలల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
34.4°/26.2°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	34.9	27.7
కోల్‌కతా	30.0	27.4
బెంగళూరు	27.6	20.5
ముంబై	31.7	25.1
చెన్నై	35.4	23.9

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
నెల్లూరు	36.3/26.5	వరంగల్	32.1/25.5
చిత్తూరు	35.2/25.0	అనంతపురం	32.1/23.6
తిరుపతి	35.2/25.0	మహబూబ్‌నగర్	32.1/23.5
గుంటూరు	34.4/26.2	మెదక్	32.0/21.6
ఆదిలాబాద్	33.8/21.5	హైదరాబాద్	31.2/22.1
నల్లగొండ	33.5/25.6	రంగారెడ్డి	31.2/22.1
ఒంగోలు	33.3/26.1	కరీంనగర్	30.6/23.4
విశాఖపట్నం	33.2/26.6	కర్నూలు	30.4/24.5
శ్రీకాకుళం	33.0/26.8	నిజామాబాద్	30.4/24.5
విజయనగరం	33.0/26.8	ఏలూరు	30.0/27.6
విజయవాడ	32.4/25.9	రాజమండ్రి	30.0/27.6
కడప	32.3/25.5	తాడేపల్లిగూడెం	30.0/27.6
ఖమ్మం	32.2/22.0	కాకినాడ	29.3/27.0

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాపే నా ప్రాణం
ఉ.09.30 ప్రియుడు
మ.12.00 ఏప్రిల్ 1 విడుదల
మ.03.00 పెళ్లికాని ప్రసాద్
సా.06.00 ఒసేయ్ రాములమ్మ



మూవీస్ నౌ
ఉ.07.45 అండర్‌డాగ్
ఉ.09.25 ఆక్టోపస్సీ
సా.04.50 ద డార్కెస్ట్ అవర్
సా.06.35 మాన్‌స్టర్ హంట్
రా.09.00 స్పెక్ట్రే




హెచ్‌బీవో
ఉ.07.44 స్పై కిడ్స్ 3డి
ఉ.10.51 ఐరన్ మ్యాన్
మ.01.00 ద అకౌంటెంట్
సా.05.05 ద హ్యాంగోవర్-3
రా.11.22 ఆర్గో



స్టార్ మూవీస్
ఉ.08.36 ఫెంటాస్టిక్ ఫోర్
మ.12.37 అవతార్
మ.03.56 ఇండిపెండెన్స్ డే
రా.09.00 జూటాపియా
రా.11.11 ద హిల్స్ హ్యావ్ ఐస్ 2



మా మూవీస్
ఉ.07.00 విజయం
మ.12.00 రౌడీ అల్లుడు
మ.03.00 నువ్వా నేనా
సా.05.00 పిజ్జా
రా.10.30 మిస్టర్ పెళ్లికొడుకు



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.35 బోల్ రాధా బోల్
ఉ.11.59 బాఘీ
సా.05.57 చెన్నై ఎక్స్‌ప్రెస్
రా.09.00 బెంగాల్ టైగర్

ఆదమరిస్తే అంతే

- గుంతలతో పొంచి ఉన్న ప్రమాదాలు
- అభివృద్ధి పనుల పేరుతో ఇష్టారాజ్యంగా రోడ్ల ధ్వంసం
- తరచూ ప్రమాదాల బారిన పడుతున్న వాహనచోదకులు



గుంతలో కూరుకుపోయిన ఆటో



పోస్టల్ కాలనీలో గుంతలో ఇరుక్కుపోయిన స్కూటీ

నెల్లూరు రూరల్ :

భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ల నిర్మాణం పనుల పేరుతో కాంట్రాక్టర్లు నగరంలోని రోడ్లను గుల్ల చేస్తున్నారు. సిమెంట్ రోడ్లను సైతం అంచుల వెంబడి, మధ్య భాగంలో యంత్రాల సహాయంతో పగలగొడుతున్నారు. తీసిన గుంతలను పూడ్చడంలో వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఈ గోతులు ప్రజలకు ప్రాణసంకటంగా మారుతున్నాయి. కురుస్తున్న కొద్దిపాటి వర్షాలకు నగరమంతా బురదమయమవుతోంది. ఈ గుంతల్లో నీరు చేరడంతో వాహనచోదకులు అందులో పడి గాయాల పాలవుతున్నారు. అయితే కార్పొరేషన్ అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నగరంలోని పోస్టల్ కాలనీలో శనివారం రోడ్డులో ఏర్పడిన గుంతలో స్కూటర్, ఆటో ఇరుక్కుపోవడంతో వాహనచోదకులు నానా అగచాట్లు పడ్డారు. భూగర్భ డ్రైనేజీ పుణ్యమా అని తాము నానా తంటాలు పడుతున్నామని వారు వాపోయారు. దాదాపు నగరంలోని ప్రతి వీధిలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి తీసిన గుంతలకు మరమత్తులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

నేడు సర్వమతాల శాంతి ర్యాలీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఇలియాజ్‌జమి

నెల్లూరు (దర్గామిట్ట) : దేశంలో శాంతి భద్రతలు ప్రశ్నార్థకంగా ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా శాంతియుతంగా ఉండాలనే ఉద్దేశంతో ఆదివారం నెల్లూరు నగరంలో అన్ని మతాలకు చెందిన వారితో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జమియత్ ఉల్లా వైస్ ప్రసిడెంట్ మౌలానా ఇలియాజ్ జమి పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ శాంతి ర్యాలీ నగరంలోని ఆదివారం ఉదయం 10 గంటలకు కోటమిట్టలోని షాదీమంజిల్ నుంచి మద్రాస్ బస్టాండ్, వీఆర్సీ సెంటర్ మీదుగా గాంధీబొమ్మ వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అహ్మద్ సాహెబ్, హాజీ అహ్మద్, అహ్మద్ సాహెబ్ పాల్గొన్నారు.

బాణసంచా బాధితులకు చెక్కుల పంపిణీ



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్

నెల్లూరు (అర్బన్) : గత ఏడాది డిసెంబర్ 31న స్థానిక పొర్లుకట్ట ప్రాంతంలో బాణసంచా పేలుడులో మృతి చెందిన 14 మంది బాధిత కుటుంబాల సభ్యులకు కలెక్టర్ ము త్యాలరాజు శనివారం తన క్యాంప్ కార్యాలయంలో నగదును చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధితులకు మొత్తం రూ.70 లక్షలను ఇప్పటి వరకు చెల్లించామని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు నగరపాలక సంస్థలో ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగాలు కూడా కల్పించి ఆదుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకటసుబ్బయ్య, ఐటీడీఏ పీఓ కమలకుమారి, తహసీల్దారు ముత్యం నరసింహులు, యానాది సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షుడు దశరథరామయ్య, కేసీ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

మాతృదేవోభవ పుస్తకావిష్కరణ



కవులను సత్కరిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు (బృందావనం) :

పురమందిరం ప్రాంగణంలోని రీడింగ్‌రూంలో శనివారం పెన్నా రచయితల సంఘం (పెరసం) ఆధ్వర్యంలో ముసులూరు నారాయణ రచించిన 'మాతృదేవోభవ' (కవితా సంపుటి) పుస్తకావిష్కరణ జరిగింది. హైదరాబాద్ ధర్మకేతనం సాహిత్య కళాపీఠం అధ్యక్షుడు రఘు వీరప్రతాప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృమూర్తి మీద ప్రేమతో నారాయణ కలం నుంచి వెలువడిన కవితలు హృదయాన్ని స్పృశిస్తున్నాయన్నారు. అమ్మప్రేమలో దాగిన తియ్యదనం ప్రతి అక్షరంలో ప్రస్ఫుటమవుతోందన్నారు. ఈ పుస్తకాన్ని నారాయణ లోకంలోని 'అమ్మ'లందరికి అంకితమివ్వడం ఎంతో గొప్పవిషయమన్నారు. ప్రముఖ కవిశ్రీ రామకృష్ణ శ్రీవత్స 'మాతృదేవోభవ' పుస్తకాన్ని సమీక్షించారు. తన కవితల్లో నారాయణ ఎంచుకున్న అంశాలు, శైలి పాఠకులను ఎంతో ఆకట్టుకుంటుందన్నారు. తొలి కృతిని 'పెరసం' కార్యదర్శి గుండాల నరేంద్రబాబు అందుకున్నారు. 'స్నేహం' అంశంపై కవి సమ్మేళనం జరిగింది. సమ్మేళంలో 50 మంది కవులు తమ కవితలు వినిపించారు. వీరిలో 10 మంది కవులు కల్లూరు రమేష్, మస్తాన్, సుమలత, సోముపత్తి రత్నం, గోవిందరాజు సుభద్రాదేవి, భవాని, పూజిత, శివకృష్ణను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి 'పెరసం 'అధ్యక్షుడు అవ్వారు శ్రీధర్‌బాబు అధ్యక్షత వహించారు.

హిందూ ధర్మ పరిరక్షణ బాధ్యత అందరిదీ


రథయాత్రలో పాల్గొన్న స్వామీజీ

డక్కిలి: హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యతని, ప్రతి పల్లెలో ఆలయాలు ఉండాలని హిందూ దేవాలయాల ప్రతిష్ఠాపన పీఠం (భాగ్య నగరం) పీఠాధిపతి పరమహంస కమాలనంద భారతీస్వామీజీ పేర్కొన్నారు. మండలంలోని సంగనపల్లి ఎస్సీ కాలనీ, యల్లావజ్జలపల్లి, కమ్మపల్లిరోడ్డు సెంటరు, కందలవారిపల్లి, నరసనాయుడుపల్లి, వెంపటవారిపల్లి, డక్కిలి గ్రామాల్లో శనివారం సంపూర్ణ గ్రామదేవాయాల రథయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న ఆలయాలను సందర్శించి అ గ్రామాల్లో ధూపదీప నైవేధ్యాలు జరిగేలా ప్రజలు చైతన్యం కావాలని సూచించారు. పల్లెల్లో ఎంతో చారిత్రత్మకమైన దేవాలయాలు ఉన్నాయని చెప్పారు. వాటి బాగోగులపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలన్నారు.

రాష్ట్ర వ్యాప్త లింక్‌లపై ఆరా

- మొబైల్ కాల్ డేటాపై ప్రశ్నల వర్షం
- ఎవరెవరితో లావాదేవీలు జరిపారు
- కృష్ణసింగ్‌ను తొలిరోజు సుదీర్ఘంగా విచారించిన పోలీసులు

నెల్లూరు సిటీ: క్రికెట్ బెట్టింగ్‌లో రారాజుగా వెలిగిన కృష్ణసింగ్‌కు రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ నాయకులు, బడాబాబులతో ఉన్న సత్సంబంధాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కోర్టు అనుమతితో కృష్ణ సింగ్‌ను మూడు రోజుల పాటు పోలీసుల కస్టడీకి తీసుకున్న విషయం తెలిసిందే. తొలిరోజు శనివారం కృష్ణసింగ్‌తో పాటు మరో నలుగురిని విడివిడిగా విచారించినట్లు సమాచారం. విచారణలో కీలక సమాచారాన్ని పోలీసులు రాబట్టినట్లు తెలిసింది. కృష్ణసింగ్ బెట్టింగ్ లావాదేవీలు జిల్లాకు మాత్రమే పరిమితం కాలేదని, రాష్ట్రంలోని మరికొన్ని జిల్లాల్లోనూ నిర్వహించినట్లుగా తెలిసింది. ఇతర జిల్లాల రాజకీయనాయకులు, బడాబాబులతోనూ సత్సంబంధాలు ఉన్నట్లుగా వెల్లడించినట్లు సమాచారం. కృష్ణసింగ్ ఫోన్ కాల్‌డేటా ఆధారంగా నిత్యం టచ్‌లో ఉన్న వారి వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే గుంటూరులో కొందరిని అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. విజయవాడ, వైజాగ్ తదిత ప్రాంతాల్లో ఉన్న లావాదేవీలపై ఆరా తీశారు.

పరారీలో ఉన్న టీడీపీ నేతల వివరాల సేకరణ

క్రికెట్ బెట్టింగ్‌లో అధికార పార్టీకి చెందిన ఐదురుగు బుకీలు పరారీలో ఉన్న విషయం తెలిసిందే. ఓ చైర్మన్ ముఖ్య అనుచరుడు బ్రహ్మనాయుడు, మాజీ కార్పొరేటర్ దూవ్వూరు శరత్‌చంద్ర, అతని కుమారుడు, కృష్ణసింగ్ ముఖ్య అనుచరుడు, టీడీపీ నేత వల్లె రవికుమార్ పోలీసుల కంటపడకుండా తప్పించుకోవడంతో కృష్ణసింగ్ వద్ద వారి వ్యక్తిగత సమాచారం తీసుకున్నారు. అలాగే కృష్ణసింగ్ బంధువులైన ఇద్దరు వ్యక్తుల గురించి విచారించినట్లు తెలిసింది.

నేడు, రేపు కొనసాగనున్న విచారణ

నేడు, రేపు కూడా పోలీసుల విచారణ జరగనుంది. కృష్ణసింగ్‌తో పాటు నలుగురిని విడివిడిగా విచారించి సమాచారం సేకరించనున్నారు. కాగా పోలీసుల విచారణలో ఏఏ విషయాలు వెలుగులోకి వస్తాయోనని రాజకీయ నేతలు, బుకీలు ఆందోళన చెందుతున్నారు.

అధికారుల తప్పకు.. వాహనదారులకు జరిమానా!



కారు రిజిస్ట్రేషన్ అయిన తరువాత ఇచ్చే స్మార్ట్‌కార్డు (ఆర్సీ)

- వాహన రిజిస్ట్రేషన్ చేసినా అందని ఆర్‌సీ
- నాలుగు నెలలుగా ఇవే ఇబ్బందులు
- ఎప్పుడు వస్తాయో తెలియదంటున్న అధికారులు
- వాహనం రోడ్డెక్కితే కేసుల నమోదు
- పెండింగ్‌లో 6వేలకు పైగా స్మార్ట్ కార్డులు
- రవాణా కార్యాలయం చుట్టూ వాహనదారుల ప్రదక్షిణాలు

నెల్లూరు (టౌన్) :

కొత్తగా వాహనాలు కొన్న వారికి ఇబ్బందులు తప్పడం లేదు. రవాణాశాఖలో నాలుగు నెలలుగా స్మార్ట్‌కార్డుల కొరత పట్టి పీడిస్తోంది. దీంతో వాహన రిజిస్ట్రేషన్ చేసి, చలానా చేతికి ఇచ్చి పంపిస్తున్నారు. సీబుక్ లేదంటూ రోడ్డుపైకి వచ్చిన వాహనదారులపై పోలీసు, రవాణాశాఖ అధికారులు కేసులు నమోదు చేస్తూ.. వాహనాన్ని సీజ్ చేస్తున్నారు. స్మార్ట్ కార్డులు ఎప్పుడు వస్తాయని అడిగినా తమకు తెలియదని అధికారులు జవాబు ఇస్తుండటంతో వాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

6 వేలకు పైగా కార్డుల పెండింగ్

నాలుగు నెలలుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న రవాణాశాఖ కార్యాలయాలల్లో స్మార్ట్‌కార్డుల కొరత ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఈ కార్డుల సరఫరా బాధ్యత ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించారు. ప్రస్తుతం కార్డులు సరఫరా ఎందుకు నిలచిపోయిందో అధికారులే చెప్పలేకపోతున్నారు. రిజిస్ట్రేషన్ పూర్తైన సుమారు 6వేల వాహనాలకు పైడా రిజిస్ట్రేషన్ (ఆర్సీ) కార్డులు నిలచిపోయాయి. కార్డుల కోసం రవాణా కార్యాలయానికి వచ్చిన వాహనదారులకు ఇంకా హైదరాబాదు నుంచి రాలేదని, వచ్చిన వెంటనే పోస్టులో ఇళ్లకు పంపిస్తామని రవాణా అధికారులు తీరిగ్గా సమాధానం ఇస్తున్నారు.

రోడ్డెక్కితే కేసుల నమోదు

రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాహనం రోడ్డు మీదకు తెస్తే ఇబ్బందులు తప్పడం లేదని వాహనదారులు వాపోతున్నారు. తనిఖీల పేరుతో పోలీసులు, రవాణా అధికారులు వాహనాలను నిలిపివేసి సీబుక్ తీసుకు రావాలని దబాయిస్తున్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని అందుకు సంబంధించిన చలనాలు తీసి చూపించినా వాటితో తమకు సంబంధం లేదని కేసులు నమోదు చేస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు. రిజిస్ట్రేషన్ కార్డు ఉంటేనే కేసులు రాయమని, లేకుంటే బైకుకు రూ.500 కారుకు రూ.1000 చలానా కట్టి పోవల్సిందేనని అధికారులు హుకుం జారీ చేస్తున్నారని చెబుతున్నారు. అధికారులు చేసిన తప్పుకు మేం శిక్ష అనుభవించాలా అంటూ వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

స్మార్ట్‌కార్డుల కొరత వాస్తవమే

నాలుగు నెలలుగా స్మార్ట్‌కార్డులు లేనిమాట నిజమే. కార్డులు వచ్చేందుకు కొంత సమయం పట్టవచ్చు. కార్డులు సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు అగ్రిమెంట్ సమయం పూర్తి అయిందని చెబుతున్నారు. పూర్తి విషయం నాకు తెలియదు. ఈ సమస్య రెండు రాష్ట్రాల్లో ఉంది.

– శివరామప్రసాద్, ఉప రవాణా కమిషనర్

కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి కలిసి పనిచేద్దాం

- పవర్ జేఏసీ జనరల్ సెక్రటరీ సాయిబాబా
- తెలుగునాడు విద్యుత్ యూనియన్ దూరం


సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

నెల్లూరు(వీఆర్సీసెంటర్): విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు, వారి న్యాయమైన కోర్కెల సాధనకు అన్ని యూనియన్లు కలసి పనిచేయాలని పవర్ జేఏసీ జనరల్ సెక్రటరీ సాయిబాబా పిలుపునిచ్చారు. నగరంలోని ఏపీ టూరిజం హోటల్‌లో శనివారం విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. పలు యూనియన్ల నాయకులు హాజరై మద్ధతు తెలిపారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయడం, సమాన పని, సమాన వేతనం తీసుకొచ్చేందుకు అన్ని యూనియన్లు కలసి జేఏసీగా ఏర్పడాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేశారని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ విషయంపై అధికారులతో చర్చించామన్నారు. ఈ సమావేశానికి తెలుగునాడు విద్యుత్ యూనియన్ నాయకులు గైర్హాజరయ్యారు. కార్యచరణ కమిటీ ఆహ్వానం అందించినా సమావేశానికి రాకపోవడంతో కాంట్రాక్ట్ కార్మికులపై వారికి ఉన్న చిత్తశుద్ధి ఎలాంటిదోనని పలువురు కార్మికులు విమర్శలు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సెక్రటరీ జీవీ శివయ్య, డిస్కం అధ్యక్షుడు జె.మనోహర్‌రెడ్డి, డిప్లమో ఇంజినీర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి.దామోదర్‌రెడ్డి, బీఎస్పీ జిల్లా కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, యూఈఈయూ జిల్లా అధ్యక్షుడు పి.రామయ్య, యూనియన్ల నాయకులు వి.శివప్రసాద్, జేఏసీ గౌరవాధ్యక్షురాలు జి.హారతి, ప్రసాద్, సంజయ్, ఇంతియాజ్, ప్రవీణ్, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

మరో బాలుడికి డెంగీ లక్షణాలు


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సూర్యప్రకాష్

తడ: రెండురోజుల వ్యవధిలో తడకు చెందిన ఇద్దరు డెంగీ లక్షణాలతో చెన్నైలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ముల బిడ్డలైన కె.లీలావతి(14), కె.సూర్యప్రకాష్(13) ఈ నెల 9న తీవ్ర జ్వరంతో సూళ్లూరుపేట ఆస్పత్రిలో చేరారు. లీలావతికి డెంగీ లక్షణాలు ఉన్నట్లు వైద్యులు ధృవీకరించడంతో కుటుంబసభ్యులు బాలికను హుటాహుటిన చెన్నైలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. సూర్యప్రకాష్‌కు వైరల్ ఫీవర్ కావడంతో మందులు ఇచ్చి, ఇంటికి పంపించేశారు. అయితే శుక్రవారం సూర్యప్రకాష్ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు చెన్నైలోని అదే హాస్పిటల్‌లో చేర్పించారు. పిల్లల ఇద్దరికీ తీవ్ర జ్వరం, ప్లేట్‌లెట్స్ కౌంట్ తగ్గుతూ ఉండటంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఎంపీహెచ్‌ఓ చిన్నయ్య ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు.

సర్వజనాసుపత్రి పనితీరు సరిగా లేదు

- పరిశీలన బృందం సభ్యుడు దత్తాత్రేయ


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దత్తాత్రేయ తదితరులు

నెల్లూరు(దర్గామిట్ట): నెల్లూరులోని సర్వజనాసుపత్రి, వైద్యశాల పనితీరు సరిగా లేదని పరిశీలన బృందం సభ్యుడు డాక్టర్ దత్తాత్రేయ అన్నారు. నగరంలోని ట్రంక్‌రోడ్డులో ఉన్న కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యశాల ఏర్పడి నాలుగేళ్లవుతున్నా.. తగినంత మంది వైద్యులను ప్రభుత్వం నియమించలేదన్నారు. సర్జరీ విభాగంలో నాలుగు యూనిట్లు పెట్టినప్పటికీ ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లతోనే నెట్టుకొస్తున్నారన్నారు. వంద వరకు సిబ్బంది పోస్టులు భర్తీ చేయాల్సి ఉందన్నారు. 750 పగకల పెద్దాస్పత్రి భవనం నిర్మించి, ప్రారంభించినా.. రోగులకు అందుబాటులోకి తేలేదన్నారు. దుర్గంధం వెదజల్లుతున్నా.. పాత హాస్పిటల్ భవనంలోనే రోగులకు చికిత్స అందిస్తున్నట్లు విమర్శించారు. ఈ నెల 10న పరిశీలన బృందం సభ్యులు 9మంది హాస్పిటల్ పరిస్థితులను పరిశీలించినట్లు తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లతోనే డాక్టర్ కాలేషా సాహెబ్‌ను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. పరిశీలన బృందం సభ్యుడు డాక్టర్ వై.సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. వేలాది మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వాల్సిన వైద్య కలాశాల ప్రతిష్ట దిగజారడం బాధాకరమన్నారు. విద్యను, వైద్యాన్ని ప్రైవేట్ పరం చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. రెడ్‌క్రాస్, క్యాన్సర్ యూనిట్లను వైద్య కళాశాలలో అనుబం ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ చంద్రశేఖర్, ఎల్ లక్ష్మీరెడ్డి, పి.శరవణ పాల్గొన్నారు.

అవినీతి అధికారులపై దృష్టి పెట్టండి

- ప్రజలను మామూళ్ల కోసం హింసించే వారిని వదలొద్దు
- ఏసీబీ డైరెక్టర్ జనరల్ ఆర్పీ ఠాకూర్


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్పీ ఠాకూర్

నెల్లూరు సిటీ: ప్రభుత్వ శాఖల్లో అవినీతి అధికారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలను లంచాల కోసం హింసించే వారిని వదలొద్దని ఏసీబీ డైరెక్టర్ జనరల్ ఆర్పీ ఠాకూర్ పేర్కొన్నారు. నగరంలోని దర్గామిట్టలోని ఏసీబీ కార్యాలయంలో శనివారం ఏసీబీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వశాఖల్లో అవినీతి, అక్రమాలు చేసే అధికారులపై వచ్చే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ శాఖలో కింది స్థాయి ఉద్యోగులు నుంచి ఉన్నతాధికారుల వరకు వారి విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో నిఘా ఉంచాలన్నారు. ప్రజలను మామూళ్ల కోసం పీడించే అధికారులను ఎట్టి పరిస్థితుల్లో వదలొద్దన్నారు. జిల్లాలో ఏసీబీ అధికారులు పనితీరు సంతృప్తిని కల్గించినట్లు తెలిపారు. అవినీతి అధికారులు ఎంత పెద్దవారైనా ఉపేక్షించవద్దని, ఎటువంటి ఒత్తిడికి తలగ్గొద్దని తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ, కార్పొరేషన్, మున్సిపాలిటీ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారుల పని తీరును నిశితంగా పరిశీలించాలని సూచించారు.

కేసుల పురోగతిపై ఆరా

ఈ ఏడాది జిల్లాలో ఆరు ట్రాపింగ్, రెండు ఆస్తులు కూడబెట్టిన కేసులు నమోదు చేసినట్లు అధికారులు ఆర్పీ ఠాకూర్‌కు వివరించారు. కొన్ని కేసులు విచారణలో ఉండగా వాటి పురోగతిపై ఆరా తీశారు. ఈ సమావేశంలో ఏసీబీ డీఎస్పీ పరమేశ్వరరెడ్డి, సీఐలు శ్రీహరి, శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పోర్టులో రాష్ట్రపతి తనయుడి పర్యటన

ముత్తుకూరు(సర్వేపల్లి): రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ తనయుడు ప్రశాంత్‌కుమార్ శనివారం కృష్ణపట్నంపోర్టులో పర్యటించారు. సతీమణితో కలిసి ఆయన పోర్టులో నౌకల ఎగుమతి–దిగుమతులను పరిశీలించా రు. అ నంతరం దక్షిణం వైపున్న అతిథి గృహంలో బస చేశారు. ఆదివారం ఉదయం చిల్లకూరు మండలంలోని కనుపూరులో ఉన్న నవనీతం పబ్లిక్ స్కూల్‌ను సందర్శిస్తారని పోర్టు వర్గాలు తెలిపాయి.

ఏసీబీ డీజీ రాక

ఏసీబీ డీజీ ఆర్‌పీ ఠాకూర్ శనివారం కృష్ణపట్నంపోర్టులో పర్యటించారు. ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ, పోర్టు ఉన్నతోద్యోగులు ఏసీబీ డైరెక్టర్ జనరల్ ఘనంగా స్వాగతం పలికారు. పోర్టులో జరిగే ఎగుమతి–దిగుమతులను పరిశీలించారు. జరుగుతున్న అభివృద్ధిని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నెల్లూరుకు వెళ్లారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన దశరథరామిరెడ్డి


నంద్యాలలో జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన దశరథరామిరెడ్డి, అనుచరులు

కోట(గూడూరు): కోట మండలం దొరువుకట్టకు చెందిన చిల్లకూరు దశరథరామిరెడ్డి శనివారం వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, గూడూరు నియోజకవర్గం సమన్వయకర్త మేరిగ మురళీధర్‌లు దశరథరామిరెడ్డితో పాటు ఆయన అనుచరులను నంద్యాలకు తీసుకెళ్లి జగన్‌మోహన్‌రెడ్డికి పరిచయం చేశారు. దశరథరామిరెడ్డి చేరికతో కోట మండలంలో పార్టీ మరింత బలపడుతుందని మేరిగ మురళీధర్ తెలిపారు. వారి వెంట కోట ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సంపత్‌కుమార్‌రెడ్డి ఉన్నారు. తీరప్రాంత గ్రామాలైన పుచ్చలపల్లి, దైవాలదిబ్బ, దొరువుకట్ట, గోవిందపల్లి నుంచి పలువురు దశరథరామిరెడ్డితో పాటు వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో స్థానిక నాయకులు చిల్లకూరు రవీంద్రరెడ్డి, సతుకుమాటి ఆదిశేషారెడ్డి, భరత్‌రెడ్డి, కావలి సతీష్ ఉన్నారు.

వైభవంగా లక్ష తులసీ దళార్చన


తులసీ దళార్చన నిర్వహిస్తున్న భక్తులు


విశేషాలంకరణలో స్వామి, అమ్మవార్లు

రాపూరు(వెంకటగిరి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం లక్ష తులసీ దళార్చన, లక్ష కుంకుమార్చన పూజలు వైభవంగా నిర్వహిం చారు. లోక కల్యాణార్థం స్వామికి ప్రీతికరమైన తులసీ దళాలతో శత సహస్ర తులసీ దళార్చన, శ్రీఆదిలక్ష్మీ అమ్మవారికి శతసహస్ర కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ ఈఓ శ్రీరామమూర్తి తెలిపారు. తొలుత శ్రీవారిని శ్రీకృష్ణుడిగా అలంకరించి మేళతాళాలు మంగళవాయిద్యాలతో సహస్రదీపాలంకరణ మండపం పక్కనున్న ప్రత్యేక మండపానికి తీసుకొచ్చారు. ఇక్కడ పలు పురి దంపతులతో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు లక్ష తులసీ దళార్చన, మూడు నుంచి సాయంత్రం 5 గంటలవరకు లక్ష కుంకుమార్చన నిర్వహించారు. వెంకటగిరి ఎ మ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దంపతులు ఆలయ చైర్మన్ తానంకి నానాజీ, ఈఓ శ్రీరా టమమూర్తి, దేవస్థాన ప్రధానార్చకులు సీతారామయ్య స్వా టమి, పెంచలయ్యస్వామి, శశిస్వామి, త్రినాథ్‌స్వామి, నాగరాజస్వామి పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

మాగుంట లేఔట్ బ్రాంచ్, నెల్లూరు, నెల్లూరు జిల్లా,ఆం.ప్ర. ఫోన్: 0861-2305620 ఈ మెయిల్: cb2844 @canarabank.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

వ.	రుణగ్రహీత & గ్యారంటార్ల వివరాలు	బకాయి(రూ.ల్లో)	తనఖాలో వున్న ఆస్తుల వివరాలు
1	**శ్రీ బిల్లు సుబ్బారావు,** తండ్రి బి.మునుస్వామి, ప్లాటు నెం.65, డి.నెం.26-7-1009, మహాత్మా గాంధీనగర్, సుభాష్ చంద్రబోస్ నగర్, వేదాయపాళెం, నెల్లూరు **ఖాతానెం. 2844619001552** **ఎన్.పి.ఏ తేది: 16.07.2017**	తేది: 05.08.17 నాటికి బకాయి రూ. 19,50,537.45 + ఏడాదికి 9.40% చొప్పున వడ్డీ నెలసరి వాయిదాలలో	శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, వేదాయపాళెం ఏరియా, వేదాయపాళెం, మహాత్మా గాంధీనగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ సర్వేనెం.12/1, డి.నెం. 26-7-1009, ప్లాటు నెం.65గా గల ఆస్తి యొక్క విస్తీర్ణం 21 అంకణములు లేదా 168చ.గ. శ్రీ బిల్లు సుబ్బారావు పేరున వున్నది. హద్దులు: తూర్పు: ఈఆస్తికి & మస్తానయ్య ఇంటిని కలుపు గోడ, దక్షిణం: ఈఆస్తికి & పఠాన్ మక్బుల్ జాన్ ఇంటిని కలుపు గోడ, పడమర: ఈఆస్తికి & ఎస్.కె.మల్లిక ఇంటిని కలుపు గోడ, ఉత్తరం: రోడ్డు

మా పేరున తనఖాపెట్టిన వ్యక్తి/ వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధింత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో మరింత వివరించిన ఆస్తుల తనఖా / ఛార్జి/ తాకట్టు మొదలైన వాటి ద్వారా పైన తెలిపిన రుణాలు/ రుణ సౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది.

పేర్కొన్న నియమనిబంధనల ప్రకారం తమ రుణాలను చెల్లించడంలో పైన తెలిపిన రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(లు)/ తనఖాదారులు విఫలమైనందున బ్యాంక్ సదరు రుణాన్ని ఎన్.పి.ఏగా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేదీ నుంచి అరవై రోజులలోగా ప్రాప్తించిన, ఇటీవలి తేదీ వరకు వడ్డీ మరియు ఇతర ఖర్చులలో తమ రుణాన్ని పూర్తిగా చెల్లించవలసిందిగా వారిని కోరుతూ సంబంధింత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంబంధిత రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(లు)/ తనఖాదారులు. ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షను 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము. ఇంతేకాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(లు)/ తనఖాదారులు నిరోధించబడుచున్నారు. సదరు చట్టం మరియు / లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కులకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. రిజిష్టర్డ్ పోస్ట్/ కొరియర్ ద్వారా సంబంధిత రుణగ్రహీతలను జారీ చేయబడిన డిమాండ్ నోటీసు వారికి అందలేదు కనుక ఈ నోటీసు ఇవ్వబడింది.

ప్రదేశం:నెల్లూరు, తేది:13.08.2017 సం॥ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్

మాగుంట లేఔట్ బ్రాంచ్, నెల్లూరు, నెల్లూరు జిల్లా, ఆం.ప్ర. ఫోన్: 0861-2305620 ఈ మెయిల్: cb2844 @canarabank.com

స్వాధీనతా ప్రకటన
నిబంధన 8(1) మరియు (2) (స్థిరాస్తి కొరకు)

నెల్లూరు (బృందావనం) : బాలాజీనగర్‌లోని గీతామయి వృద్ధాశ్రమంలో శనివారం రాష్ట్ర బీసీ సేనా అధ్యక్షుడు కొల్లు మధుబాబుయాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర బీసీ సేనా అధ్యక్షుడిగా మధుబాబుయాదవ్ ఎన్నికైన సందర్భంగా ఆశ్రమంలో కార్పొరేటర్ నూనె మల్లికార్జునయాదవ్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో కె.మల్లికార్జున, పాముల హరి, మధురెడ్డి, ఎస్.శ్రీనివాసులు, సతీష్, పి.శ్రీనివాసులు, ఆశ్రమ వ్యవస్థాపకుడు తమ్మినేని పాండు పాల్గొన్నారు.



నంద్యాల ఉపఎన్నికల సందర్భంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి. - నెల్లూరు(సెంట్రల్)

• కొత్త బంగారు లోకం



బెజవాడ గోపాలరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అలరించారు. కరస్పాండెంట్ జేవీరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు కేవలం మార్కుల కోసం కాకుండా విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. కమిటీ సభ్యులు తుంగా శివప్రసాదరెడ్డి, తూపిలి సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ మృదుల, అధ్యాపకులు పాల్గొన్నారు. - నెల్లూరు (టౌన్)

ప్రైవేట్ పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి



వికాస్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



చైతన్య భారతిలో..

నెల్లూరు (బారకాసు) : బాలాజీనగర్‌లోని వికాస్ ఇంగ్లిష్ మీడియం మీడియం హైస్కూల్‌లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అందరిని అలరించారు. వేషధారణలో ఉన్న ఆయా విద్యార్థులు ఉట్టి కొట్టడం, కోలాటం ఆడి సందడి చేశారు. ఆ స్కూల్ ప్రిన్సిపల్ కర్లం జ్యోతిప్రతాప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చైతన్యభారతిలో కృష్ణాష్టమి వేడుకలు

నెల్లూరు (దర్గామిట్ట) : నగరంలోని గాంధీబొమ్మ సమీపంలోని చైతన్యభారతి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో శ్రీకృష్ణాష్ట వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ వి.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను ఇటువంటి పండగలను నిర్వహిస్తున్నారు. విద్యార్థులు శ్రీ కృష్ణుడు,గోపికల వేషధారణలో ఉట్టి మహోత్సవంలో పాల్గొన్నారు.

నలందలో ఆటల పోటీలు

నెల్లూరు (టౌన్) : బాలాజీనగర్‌లోని నలంద స్కూల్‌లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలను నిర్వహించారు. పరుగు పందెం, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్ తదితర ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. స్కూల్ డైరెక్టర్ ఫహీం మాట్లాడుతూ ఒత్తిడితో కూడిన నేటి జీవితంలో ఆటల్లో పాల్గొనడంతో శారీరక ఆరోగ్యం కలుగుతుందన్నారు. ప్రిన్సిపల్ ఖాశీంపీరా, హెచ్‌ఎం హేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నలంద స్కూల్‌లో ఆటల పోటీల దృశ్యం

నష్టాలు పూడ్చుకోవడానికే ఖాతాదారులపై భారం

వీసీబీ చైర్మన్ చలసాని

నెల్లూరు (వీఆర్సీసెంటర్) : ప్రస్తుతం బ్యాంకింగ్ వ్యవస్థ నష్టాల్లో ఉందని, పెద్ద నోట్ల రద్దుతో పెద్ద పెద్ద బ్యాంక్‌లు డిపాజిట్లపై వడ్డీ తగ్గించడంతో ఖాతాదారులు నష్టపోతున్నారని ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు అన్నారు. పారిశ్రామిక వేత్తలు బ్యాంక్‌లకు రుణాలు ఎగనామం పెట్టడం నిరర్ధక ఆస్తులు పెరిగి, నష్టాలు పూరించడానికి వడ్డీలు తగ్గించడం, చార్జీల మోతతో ఖాతాదారులపై పెను భారం పడుతుందన్నారు. పెద్ద నోట్ల రద్దు వల్ల సామాన్య ప్రజలు ఒరిగిందేమీలేదన్నారు. ఈ నెల 1 నుంచి పలు బ్యాంక్‌ల్లో సేవింగ్స్ ఖాతాలపై వడ్డీ 4 శాతం నుంచి 3.5 శాతానికి తగ్గించగా వీసీబీలో 6.25 చెల్లిస్తుందన్నారు. కొన్ని రకాల సేవలకు చార్జీలు తొలగించామని చెప్పారు. నెల్లూరు బ్రాంచ్ ద్వారా రూ.100 కోట్ల మేర రుణాలు అందించడమే తమ బ్యాంకు ధ్యేయమన్నారు. బ్యాంక్ సభ్యుల మహాసభ శనివారం మైపాడుగేటు వద్ద ఉన్న హోటల్‌లో నిర్వహించారు. చలసాని మాట్లాడుతూ బ్యాంకు సభ్యుల కోసం రూ.30 వేలు వైద్య ఖర్చులకు, మృతి చెందిన కుటుంబాల కు రూ.50 వేల నుంచి లక్ష వరకు పరిహారం అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు మెరిట్ అవార్డుల కింద ఇప్పటికి రూ.2.30 కోట్లు ఖర్చు చేశామని, వైస్ చైర్మన్ ఎం.రాఘవరావు, సీఈఓ పీవీ నరసింహమూర్తి, నెల్లూరు బ్రాంచ్ మేనేజర్ రమేష్, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమ ఆవిర్భావ దినోత్సవం

నెల్లూరు(టౌన్): వీఆర్ కళాశాలలో శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమ ఆవి ర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నందకిరణ్ మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న విద్యార్థి ఉద్యమం ఆవిర్భవించిందన్నారు. ఎంతో మంది విద్యార్థులు, యువకులు దేశం కోసం బలిదానాలు చేశారన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు నిరంతరం పోరాటం చేస్తున్నాయని చెప్పారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను, సనత్, నాయకులు షారూక్, అశోక్, శ్రీకాంత్, ఆదిత్య, చరణ్, మనోజ్ పాల్గొన్నారు.

నమో వేంకటేశాయ రథయాత్ర

నెల్లూరు(బృందావ నం) : హైదరాబాద్ నుంచి తిరుమలకు బయలుదేరిన 'నమో వేంకటేశా య రథయాత్ర' శని వారం రాత్రి నెల్లూ రు చేరింది. స్టోన్‌హౌస్‌పేట పప్పులవీధిలోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయం నుంచి నగరంలోని వివిధ ప్రధాన మార్గాల్లో రథయాత్ర సాగింది. హైదరాబాద్‌లోని వేంకటేశ్వర మహామంత్ర పీఠం ఫౌండర్, ఆర్గనైజర్ పుల్లగూర్ల సాయిరెడ్డి (గోవిందదాసు) మాట్లాడుతూ ప్రజ లందరికి శ్రీవారి కరుణా కటాక్షాలు లభించాలని తిరుమలలో కొలువైన శ్రీనివాసుడికి 15వ సంవత్సరం (పంచదశ) ఏడు కోట్ల జపములతో రథయాత్ర చేపడుతున్నట్లు వివరించారు. శ్రీవేంకటేశ్వరుని దివ్య రథ యాత్ర ఈ ఏడాది జూలై 21న హైదరాబాద్, హబ్సిగూడలోని పీఠం నుంచి బయలుదేరిందన్నారు. స్వామివారి భక్తులు పుస్తకంలో భక్తిశ్రద్ధలతో లిఖించిన 'ఓం శ్రీవేంకటేశాయ' ఏడు కోట్ల జపములను ఈ నెల 14న తిరుపతిలో శ్రీస్వామివారి పాదాల చెంత ఉంచి, 15న గోకులాష్టమినాడు తిరుపతిలోని ఎస్వీ డెయిరీ ఫాంలో జప హోమాదులు నిర్వహించి శ్రీవేంకటేశ్వర దివ్యమహామంత్ర స్తూపంలో సమర్పించనున్నట్లు పుల్లారెడ్డి వివరించారు పీఠం నెల్లూరు శాఖ కన్వీనర్ శివనారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. తమ కోరికలు తీర్చాలని స్వామివారిని ప్రార్థిస్తూ అష్టాక్షరీ మంత్రం రాసి నమో వేంకటేశాయ రథంలో ఉన్న శంఖంలో వేశారు.

దాడి చేశారంటూ ఫిర్యాదు

నెల్లూరు సిటీ : భార్య, అత్త ఇద్దరూ తనపై, తల్లిదండ్రులపై దాడి చేశారని బాధితుడు ఆరో నగర పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. నగరంలోని ఎన్టీఆర్ నగర్ చెరుకుతోటకు చెందిన ఎస్ నరేష్‌కు రజిత అలియాస్ నందినితో తొమ్మిదేళ్ల క్రితం వివాహమైంది. ఈ క్రమంలో వారి మధ్య విభేదాల కారణంగా ఏడాదిన్నర క్రితం విడిపోయారు. అప్పటి నుంచి రజిత ఎన్టీఆర్‌నగర్‌లోని పుట్టింట్లో ఉంటుంది. పెద్ద మనుషులు రూ.1.30 లక్షలు డబ్బును రజితకు చెల్లించే విధంగా విడాకులు తీసుకునేందుకు తీర్మానం చేశారు. ఈ క్రమంలో నరేష్ సకాలంలో డబ్బులు అందకపోవడంతో ఇంటిని విక్రయించైనా డబ్బులు చెల్లించాలనే ఉద్దేశంతో ఇంటిని ఖాళీ చేసి మరో ఇంటికి మారేందుకు శుక్రవారం వస్తువులను తరలిస్తున్నాడు. ఈ క్రమంలో భార్య రజిత, అత్త వెంకమ్మ అక్కడికి చేరుకుని తమకు డబ్బులు చెల్లించకుండా పారిపోతారా అంటూ దాడి చేశారని, అడ్డొచ్చిన నరేష్ తల్లిదండ్రులు నరసింహులు, చిరంజీవమ్మను కూడా కొట్టి గాయపరిచారు. చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రిలో చేరారు. బాధితుడు ఆరో నగర పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. సీఐ సంగమేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1 రక్త సంబంధం లేదా వారసత్వం ద్వారా పౌరసత్వాన్ని పొందడాన్ని ఏమంటారు?
1) జస్‌సోలి 2) జస్ సాంగ్వునిస్
3) హెరిడిటరీ 4) హెరిటోజెనిస్

2 భారత రాజ్యాంగంలో ఓట్-ఆన్-అకౌంట్ గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 112 2) 113 3) 116 4) 117

3 అవిశ్వాస తీర్మానంపై సభ్యులు వేసే ఓటును ఏమంటారు?
1) కాన్ఫిడెన్స్ ఓటు 2) సపోర్టింగ్ ఓటు
3) బిలీవబుల్ ఓటు 4) ట్రస్ట్ ఓటు

4 'పార్లమెంట్ 'రిసెస్'లో ఉంది' అంటే..?
1) పార్లమెంట్ సమావేశంలో ఉంది
2) పార్లమెంట్ సమావేశంలో లేదు
3) లోక్‌సభ ఎన్నికల సందర్భం
4) లోక్‌సభ రద్దయి ఉండటం

5 దేని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'సెఫాలజీ' అంటారు?
1) ఎన్నికలు
2) నేరమయ రాజకీయాలు
3) రాజకీయాలు 4) రాజకీయ పార్టీలు

6 ఏదైనా అంశంపై శాసనం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరడం అనేది ఏ విధానానికి సంబంధించింది?
1) కమ్యూనిస్ట్ ప్రభుత్వ విధానం
2) నియంతృత్వ ప్రభుత్వ విధానం
3) రాచరిక ప్రభుత్వ విధానం
4) ప్రత్యక్ష ప్రజాస్వామ్య విధానం

7 'స్నాప్ పోల్' అనేది ఏ తరహా ఎన్నిక?
1) సాధారణ ఎన్నిక 2) ఉప ఎన్నిక
3) మధ్యంతర ఎన్నిక 4) ప్రైవేటీకావు

8 రాజకీయ పార్టీలు జారీ.చేసే 'విప్' స్వభావం ఎలాంటిది?
1) ఆజ్ఞాపరమైంది 2) విన్నపం లాంటిది
3) మర్యాద పూరితమైంది
4) తిరస్కరణపరమైంది

9 ప్రతిపక్షాలు 'టోకెన్ కోత' పేరుతో కోత తీర్మానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్‌లో ఎంత తగ్గించాలని కోరవచ్చు?
1) రూ. 1 2) రూ. 100
3) ప్రతిపక్ష పార్టీ నిర్ణయించిన మొత్తం
4) అధికార పార్టీ నిర్ణయించిన మొత్తం

1 యుద్ధం లాంటి అత్యవసర సందర్భంలో ప్రభుత్వానికి అవసరమైన ఖర్చుకు పార్లమెంట్ నామమాత్రపు అనుమతితో చేసే వ్యయాన్ని ఏమంటారు?
1) ఓట్-ఆన్- క్రెడిట్
2) ఓట్-ఆన్-అడ్వాన్స్
3) ఓట్-ఆన్-ఎమర్జెన్సీ
4) ఓట్-ఆన్-ప్రివెన్షన్

1 'మెయిడ్ ఇన్ స్పీచ్' అంటే..?
1) సుదీర్ఘంగా ప్రసంగించడం
2) ప్రజా ప్రతినిధి పదవీకాలంలో ఒకే ఒకసారి ప్రసంగించడం
3) తొలిసారి ఎన్నికైన వ్యక్తి మొదటిసారి చట్ట సభల్లో ప్రసంగించడం
4) పూర్తి సాక్ష్యాలు చూపుతూ ప్రసంగించడం

1 ప్రశ్నోత్తరాల (క్వశ్చన్ అవర్) సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలు ఎన్ని రకాలు?
1) 2 2) 3 3) 4 4) 5

1 పార్లమెంట్ సమావేశాల్లో మధ్యాహ్నం 1 గంటలకు ప్రారంభమయ్యే 'శూన్య సమయం' అనేది?
1) రాజ్యాంగం ప్రకారం అవతరించింది
2) పార్లమెంట్ రూల్స్ ప్రొసీజర్ ప్రకారం అవతరించింది
3) శాసనం ప్రకారం అవతరించింది
4) పార్లమెంట్ స్వతహాగా ప్రారంభించింది

1 కింది వాటిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి 5 మంది సభ్యుల మద్దతు అవసరం లేనిది ఏది?
1) వాయిదా తీర్మానం
2) సావధాన తీర్మానం
3) అవిశ్వాస తీర్మానం
4) ప్రభుత్వంపై ప్రవేశపెట్టే అభిశంసన తీర్మానం

1 'బఫర్ స్టేట్' అంటే..? 5
1) యుద్ధాన్ని కోరుకునే దేశం
2) శాంతిని కోరుకునే దేశం
3) రెండు పెద్ద దేశాల మధ్య ఉన్న చిన్న తటస్థ దేశం
4) అస్థిర ప్రభుత్వం ఉన్న దేశం

1 రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్ ఏది?
1) 71 2) 72 3) 171 4) 172

1 ఫ్రెంచ్ భాషా పదం 'లేజా ఫేర్' అంటే?
1) ఎక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
2) తక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
3) ప్రభుత్వం లేని దేశం
4) జాతీయ ప్రభుత్వం ఉన్న దేశం

1 'ఒక వ్యక్తిని తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని బలవంతం చేయరాదు' అనేది..?
1) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
2) డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా
3) డబుల్ జియోపార్డీ
4) ఎక్స్ పోస్ట్ ఫాక్టో లా

1 దక్షిణాఫ్రికాలో నల్ల జాతి వారి పట్ల శ్వేత జాతీయులు ఆధిపత్యం చలాయించడాన్ని ఏమంటారు?
1) డెమోగాగ్ 2) జెనోసైడ్
3) అసీలమ్ 4) అపార్థీడ్

2 'అసైలమ్' అంటే..? 0
1) రాజకీయ బహిష్కరణ
2) దేశ బహిష్కరణ
3) రాజకీయ ఆశ్రయం
4) దేశద్రోహ నేరం

2 ఒకే నేరానికి రెండుసార్లు శిక్షించరాదని ఆర్టికల్ - పేర్కొంటోంది. రాజ్యాంగ పరిభాషలో దీన్ని ఏమంటారు?
1) డబుల్ పనిష్మెంట్
2) డబుల్ జియోపార్డీ
3) డబుల్ జడ్జిమెంట్
4) డబుల్ జస్‌సోలి

2 ద్విసభా విధానం అమల్లో ఉన్న దేశాల్లో బిల్లుల రూపకల్పనలో ఒక సభ పొరపాటును మరో సభ సరిదిద్దటాన్ని ఏమంటారు?
1) కరెక్షన్ ఆఫ్ ది చాంబర్
2) కరెక్షన్ ఆఫ్ ది పారడాక్స్
3) కరెక్షన్ ఆఫ్ ది లాస్
4) కరెక్షన్ ఆఫ్ ది యాక్ట్

2 లోక్‌సభ సమావేశాన్ని స్పీకర్ 'అడ్జర్న్' చేయడం అంటే?
1) తాత్కాలిక వాయిదా
2) నిరవధిక వాయిదా
3) దీర్ఘకాలిక వాయిదా
4) సభకు అధ్యక్షత వహించడం

2 విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విషయంలో పాటించే 'క్రిమిలేయర్' అంటే?
1) బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
2) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
3) బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు
4) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు

2 ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసి, మిలిటరీ అధికారాన్ని చేజిక్కించుకుని పరిపాలించే ప్రభుత్వాన్ని ఏమంటారు?
1) మార్షల్ గవర్నమెంట్
2) ఆలిగార్కి 3) మోనార్కి
4) జుంటా ప్రభుత్వం

2 అరిస్టాటిల్ పేర్కొన్న 'కులీన ప్రభుత్వం' ( ) అంటే..?
1) మేధావుల ప్రభుత్వం
2) సైనిక ప్రభుత్వం
3) అజ్ఞానుల ప్రభుత్వం
4) ప్రజా ప్రభుత్వం

2 ముఖ్యమైన నాయకులు రహస్యంగా నిర్వహించే సమావేశాన్ని ఏమంటారు?
1) సపరేట్ సమ్మిట్ 2) కాన్‌క్లేవ్
3) హైలెవల్ సమ్మిట్ 4) జుంటా సమ్మిట్

2 భారత పార్లమెంటరీ విధానంలో 'సమాంతర ప్రభుత్వం' అని దేన్ని అంటారు?
1) హై కమాండ్
2) ఇన్నర్ కేబినెట్ 3) కిచెన్ కేబినెట్
4) ప్రధానమంత్రి ఆఫీస్ (పీఎంవో)

2 ప్రాథమిక చట్టాల్లోని అంశాలను మార్చడానికి లేదా నూతన అంశాలను చేర్చడానికి రూపొందించే నూతన చట్టాన్ని ఏమంటారు?
1) హెన్రీ -XIII క్లాజ్
2) హెన్రీ -XIV క్లాజ్
3) హెన్రీ -XX క్లాజ్ (
4) హెన్రీ -XVI క్లాజ్

3 రాష్ట్రపతి అధికారమైన 'ప్రొరోగ్' అంటే?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
3) పార్లమెంట్‌ను సమావేశపరచడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించడం

3 'మూడో ప్రపంచ దేశాలు' అంటే?
1) అభివృద్ధి చెందిన దేశాలు
2) అభివృద్ధి చెందుతున్న దేశాలు
3) ఆసియా ఖండ దేశాలు
4) ఆఫ్రికా ఖండ దేశాలు

3 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' అనే పదాన్ని సుప్రీంకోర్టు తొలిసారిగా ఎప్పుడు ఉపయోగించింది?
1) 1967 2) 1969
3) 1971 4) 1973

30 రాజ్యాంగం లేదా చట్టం ప్రకారం అధికారాన్ని కలిగి ఉండటాన్ని ఏమంటారు?
1) డి ఫాక్టో 2) డి జ్యూర్
3) నామినల్ పవర్ 4) లీగల్ పవర్

3 ఆర్టికల్ - 1 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన 'ఆర్డినెన్స్' అనేది..
1) శాసన నిర్మాణశాఖ శాసనం
2) కార్యనిర్వాహక శాఖ శాసనం
3) న్యాయశాఖ శాసనం
4) పైవన్నీ

3 న్యాయస్థానాలు తమకు తామే జోక్యం చేసుకుని ఒక అంశాన్ని స్వీకరించి తీర్పు ఇవ్వడాన్ని ఏమని పిలుస్తారు?
1) సుమోటో 2) లోకస్ స్టాండీ
3) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
4) అల్ట్రా వైరస్

3 'చట్టం నిర్ధారించిన పద్ధతి' (ప్రొసీజర్ ఎస్టాబ్లిష్డ్ బై లా)ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) అమెరికా 2) ఇంగ్లండ్
3) ఫ్రాన్స్ 4) జపాన్

3 శిక్ష అనుభవిస్తున్న ఖైదీని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కొన్ని షరతులతో తాత్కాలికంగా విడుదల చేయడాన్ని ఏమంటారు?
1) గ్యాలప్ 2) బెయిల్
3) పెరోల్ 4) కండీషనింగ్

3 ఎన్నికల ముందు అధికారంలో ఉన్న పార్టీ వియోజక వర్గాలను తమకు అనుకూలంగా పునర్వ్యవస్థీకరించుకోవడాన్ని ఏమంటారు?
1) ఫిలిబస్టర్ 2) గెర్రిమాండరింగ్
3) స్వాయిల్ విధానం
4) నాన్-డీలిమిటేషన్

3 పార్టీ ఫిరాయింపులకు సంబంధించి 'ఫ్లోర్ క్రాసింగ్' అంటే?
1) ప్రతిపక్ష పార్టీ నుంచి అధికార పార్టీకి ఫిరాయించడం
2) అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీకి ఫిరాయించడం
3) మూకుమ్మడిగా పార్టీ ఫిరాయించడం
4) పార్టీని విడిచి నూతన పార్టీని స్థాపించడం

4 'ఫిలిబస్టర్' అంటే? 0
1) చట్ట సభల నియమాలను ఉల్లంఘించడం
2) సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం
3) చట్ట సభల్లో సుదీర్ఘంగా ప్రసంగించడం
4) సభ నుంచి వాకౌట్ చేయడం

4 పార్లమెంట్ సమావేశాల కాలం తక్కువగా ఉండి, ఆమోదించాల్సిన బిల్లులు ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి చర్చ లేకుండా మూకుమ్మడిగా ఆమోదించడాన్ని ఏమంటారు?
1) రాటిఫికేషన్ 2) గిలిటనింగ్
3) రెడీటన్ 4) యాక్సెప్టెన్సీ

4 'కొన్ని కేసుల్లో న్యాయస్థానాలు పూర్తిగా విచారించి, తీర్పు ఇచ్చిన తర్వాత మళ్లీ పునర్విచారణ చేయకూడదు' అనే భావన?
1) క్యురెటివ్ 2) రెస్ జ్యుడికేటా
3) ప్రివెంటివ్‌నెస్ 4) క్లోజర్

4 'అమికస్ క్యూరీ' అంటే?
1) పిటిషన్ వేసినవారు
2) సాక్ష్యం చెప్పిన వారు
3) కోర్టు సహాయకుడు
4) నేరం మోపబడిన వారు

4 'కమ్యూనిస్ట్ దేశాలకు, ప్రజాస్వామ్య దేశాలకు మధ్య ఇనుప తెర (I) ఉంది' అని ఎవరు వ్యాఖ్యానించారు?
1) రూజ్‌వెల్ట్ 2) ఉడ్రోవిల్సన్
3) లెనిన్ 4) విన్‌స్టన్ చర్చిల్

4 'ప్రాథమిక హక్కులను ప్రభుత్వం అమలు చేయాలి, పౌరుడు అనుభవించాలి. దీని నుంచి ఎవరికీ మినహాయింపు లేదు' అనే భావనను ఏమంటారు?
1) డాక్ట్రిన్ ఆఫ్ వేవర్
2) డాక్ట్రిన్ ఆఫ్ ఎక్లిప్స్
3) డాక్ట్రిన్ ఆఫ్ సెవరబిలిటీ
4) డాక్ట్రిన్ ఆఫ్ ప్రాస్పెక్టివ్ లా

4 అమెరికాలో అమల్లో ఉన్న 'డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా' అనే పదాన్ని భారత సుప్రీంకోర్టు తొలిసారి ఏ కేసులో ఉపయోగించింది?
1) కేశవానంద భారతీ కేసు (1973)
2) గోలక్‌నాథ్ కేసు (1967)
3) మినర్వా మిల్స్ కేసు (1980)
4) మేనకా గాంధీ కేసు (1978)

4 'రాజ్యాంగబద్ధతావాదా'నికి (C t) సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది ప్రభుత్వానికి అధికారం కల్పిస్తుంది
2) నియంత్రణలు విధిస్తుంది
3) పరిపాలన మార్గదర్శకాలను తెలుపుతుంది
4) పైవన్నీ సరైనవే

4 'పునరాయనం' (రీకాల్) అంటే? o
1) సమావేశాలను ఆహ్వానించడం
2) చట్ట సభలను పునరుద్ధరించడం
3) ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం
4) ఎన్నికైన ప్రతినిధిని వెనక్కి పిలవడం

4 'మేం ఆజ్ఞాపిస్తున్నాం' అనే రిట్‌కు సరైన అర్థ వివరణ?
1) మాండమస్ 2) కో-వారెంటో
3) ప్రొహిబిషన్ 4) సెర్షియోరరీ

5 'బై క్యామరల్ లెజిస్లేచర్' అంటే?
1) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు చట్ట సభలు ఉండటం
2) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు ప్రభుత్వాలు ఉండటం
3) కేంద్ర శాసన నిర్మాణ శాఖలో రెండు సభలు ఉండటం
4) కేంద్రంలో ఒకే పార్టీ రెండుసార్లు అధికారాన్ని చేపట్టడం

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 2	5) 1
6) 4	7) 3	8) 1	9) 2	10) 1
11) 3	12) 2	13) 4	14) 2	15) 3
16) 2	17) 2	18) 1	19) 4	20) 3
21) 2	22) 2	23) 1	24) 1	25) 4
26) 1	27) 2	28) 4	29) 1	30) 3
31) 2	32) 4	33) 2	34) 2	35) 1
36) 4	37) 3	38) 2	39) 1	40) 3
41) 2	42) 2	43) 3	44) 4	45) 1
46) 4	47) 4	48) 4	49) 1	50) 3

2017 ICC Women's World Cup Winner?



N. Vijayender Reddy
Subject expert
Hyderabad

GENERAL AWARENESS

1. Who will become the first female President of the Supreme Court of the United Kingdom on October 2, 2017?
1) Nicola Blackwood
2) Jill Black 3) Brenda Hale
4) Amber Rudd
5) Luciana Berger

2. Which country won the women's cricket world cup in July 2017?
1) Australia 2) England
3) India 4) South Africa
5) New Zealand

3. The United Nations General Assembly created which of the following days as International Day for 'Micro, Small and Medium Enterprises'?
1) April 27 2) May 27
3) June 27 4) July 27
5) August 27

4. Dorgria Kondh tribe is in the news recently. These people live in:
1) Rajasthan 2) Jharkhand
3) Chhattisgarh
4) Odisha 5) West Bengal

5. Which of the following airports is renamed after Pandit Deen Dayal Upadhyaya?
1) Bhopal 2) Gandhinagar
3) Lucknow 4) Ranchi
5) Agra

6. Which of the following companies has acquired eBay India?
1) Amazon 2) Future Group
3) Flipkart 4) Abof
5) Alibaba

7. Park street was renamed Sheikh Mujibur Rahaman Road in April 2017. It is in:
1) Kolkata 2) New Delhi
3) Chennai 4) Mumbai
5) Ranchi

8. Which of the following became the first country in the world to ban metals mining recently?
1) Cuba 2) Honduras
3) Bahamas 4) El Salvador
5) Venezuela

9. The G7 Foreign Ministries Meeting was held in April 2017 in Lucca, a city in:
1) USA 2) Germany
3) Italy 4) France
5) Canada

10. Who is the author of the book "The Flaming Tresses of Draupadi" ?
1) Pratibha Ray
2) Pranab Mukharjee
3) P. Chidambaram
4) M. Veerappa Moily
5) None of these

11. Deoghar airport will be expanded into a world class airport. It is in:
1) Jharkhand 2) Chhattisgarh
3) Haryana
4) Madhya Pradesh
5) Rajasthan

12. Which is the first tiger reserve in India to officially introduce a Mascot?
1) Jim Corbett 2) Kanha
3) Sariska 4) Ranthambore
5) Bandipur

13. The fifth hub of the National Security Guard (NSG) was operationalised recently in the state of:
1) Tamil Nadu 2) Assam
3) Gujarat 4) Karnataka
5) Kerala

14. India-Mongolia military training exercise was held in April 2017 in Mizoram. It is called:
1) Lamitye 2) Ekuverin
3) Maitri
4) Nomadic Elephant
5) Prabal Dostyk

15. Which state government has launched "Operation Durga" to ensure safety of women?
1) Haryana 2) West Bengal
3) Uttar Pradesh
4) Rajasthan 5) Gujarat

16. Which Bollywood actor has launched "Bharat Ke Veer" a web portal and mobile application?
1) Anupam Kher
2) Ajay Devgan
3) Shah Rukh Khan
4) Akshay Kumar
5) Amitabh Bachchan

17. The biennial Thakurani Jatra fesitval of Berhampur was held recently in:
1) Jharkhand 2) Bihar
3) Odisha 4) Uttar Pradesh
5) Punjab

18. What is the minimum capital required for the Wholesale and Long Term Finance (WLTF) banks?
1) Rs. 100 Cr. 2) Rs. 200 Cr.
3) Rs. 500 Cr. 4) Rs. 1000 Cr.
5) Rs. 2000 Cr.

19. The Banks Board Bureau (BBB) has drawn up an elaborate Governance, Reward and Accountability Framework (GRAF) for:
1) Payments Banks
2) Small Finance Banks
3) Public Sector Banks
4) Private Sector Banks
5) None of these

20. Which State has initiated "Tare Zameen Par" Program to enlighten children in naxal-affected areas?
1) Chhattisgarh 2) Jharkhand
3) Madhya Pradesh
4) Bihar 5) Odisha



BANK
POs, Clerks & Groups
Special

21. The Regeneron Science Talent Search Competition is also known as?
1) Green Nobel Prize
2) Science Nobel Prize
3) Alternative Nobel Prize
4) Junior Nobel Prize
5) Jewish Nobel Prize

22. Who is the author of the book "Mr and Mrs Jinnah"?
1) V.K. Cherian 2) Sheela Reddy
3) Douglas Murray
4) Harris Khalique
5) None of these

23. The Centre on Integrated Rural Development for Asia and the Pacific (CIRDAP) has its headquarters in:
1) Jakarta 2) Singapore
3) Dhaka 4) Tokyo
5) Beijing

24. Who took over as the Managing Director and Chief Executive Officer of engineering and construction giant Larsen and Toubro (L & T) on July 1, 2017?
1) Anil Singhvi
2) Subodh Bhargava
3) Bhavish Aggarwal
4) S.N. Subrahmanyan
5) None of these

25. Who has been appointed as Ambassador and Permanent Representative of India to the United Nations Offices in Geneva?
1) Navarang Saini
2) Ranjit Rae
3) Rajiv Kumar Chander
4) Manjeev Singh Puri
5) None of these

26. Cervantes Prize is awarded annually to honor the lifetime achievement of an outstanding writer in which of the following languages?
1) Portuguese 2) Russian
3) Spanish 4) Arabic
5) German

27. Girish Chandra Saxena passed away on April 14, 2017. He was former Governor of:
1) Assam
2) Jammu & Kashmir
3) Bihar 4) Odisha
5) West Bengal

28. The 24th BASIC Ministerial Meeting on Climate Change took place in which of the following cities in April 2017?
1) Shanghai 2) New Delhi
3) Mumbai 4) Beijing
5) Kolkata

29. Which of the following countries is not a member of BASIC?
1) Brazil 2) Australia
3) India 4) China
5) South Africa

30. The Footwear Design and Development Institute (FDDI) is headquartered in:
1) Mumbai 2) Patna
3) Noida 4) Chennai
5) Hyderabad

31. Nicos Anastasiades visited India in April 2017. He is the President of:
1) Cyprus 2) Greece
3) Lebanon 4) Malta
5) Israel

32. Yerevan is in the news recently. It is the capital of:
1) Belarus 2) Armenia
3) Ukraine 4) Georgia
5) Latvia

33. Who became the first Sri Lankan cricketer to be inducted into ICC's Hall of fame in June 2017?
1) Sanath Jayasuriya
2) Kumar Sangakkara
3) Muttiah Muralitharan
4) Mahela Jayawardene
5) Aravinda de Silva

34. Who won the Korchnoi Zurich chess challenge title in April 2017?
1) Viswanathan Anand
2) Magnus Carlsen
3) Vladimir Kramnik
4) Hikaru Nakamura
5) None of these

35. Nour El Sherbini successfully defended her world squash title in April 2017. She belongs to:
1) Iran 2) Turkey
3) Egypt 4) Indonesia
5) Brunei

36. Who is the author of the book "Fedegraphica: A Graphic Biography of the Genius of Roger Federer"?
1) Mark Hodgkinson
2) William Skidelsky
3) David Foster Wallace
4) Chris Bowers
5) Brad Gilbert

37. Who among the following has created an app named "100 MB"?
1) Sania Mirza
2) Sachin Tendulkar
3) P.V. Sindhu 4) P. Gopichand
5) Leander Paes

38. Who won his first ever Malaysia Open badminton title in April 2017?
1) Lin Dan 2) Lee Chong Wei
3) Chen Hung-ling
4) Kidambi Srikanth
5) None of these

39. Who won the Malaysia Open badminton women's single title in April 2017?
1) P.V. Sindhu
2) Carolina Marin
3) Tai Tzu Ying
4) Jinhua Tang
5) None of these

40. Who won the Formula One Chinese Grand Prix title in April 2017?
1) Lewis Hamilton
2) Sebastian Vettel
3) Max Verstappen
4) Daniel Ricciardo
5) Felipe Massa

KEY

1) 3	2) 2	3) 3	4) 4	5) 5
6) 3	7) 2	8) 4	9) 3	10) 4
11) 1	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 3	18) 4	19) 3	20) 2
21) 4	22) 2	23) 3	24) 4	25) 3
26) 3	27) 2	28) 4	29) 2	30) 3
31) 1	32) 2	33) 3	34) 4	35) 3
36) 1	37) 2	38) 1	39) 3	40) 1




ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి.





కనుక్కోండి

కుట్టును కంటిన్యూ చెయ్యడానికి 1, 2, 3, 4, 5, 6 లలో ఏ ఊలు ఉపయోగించాలో కనుక్కోండి.



ఔనా

ఆస్ట్రేలియాలో ప్రజలకన్నా కంగారూలే ఎక్కువగా ఉన్నాయి



నాన్నా చెప్పవా?

శిలాజాలు ఎలా రూపొందుతాయి?


డైనోసారస్‌లు, జడల ఏనుగులు వంటి పలు జీవులు ప్రస్తుతం మన భూమి మీద బతికిలేవు. అయినా సరే వాటి గురించి మనం తెలుసుకోగలగడానికి శిలాజాలే ప్రధాన కారణం. పురాతన కాలంలో బతికిన జంతువుల, చెట్ల అవశేషా



లను, వాటి తాలూకు ముద్రలను, గుర్తులను, జాడలను, ఇంకా వాటి గురించి, వాటి జీవన విధానం గురించి తెలిపే ఇతర ఆధారాలను శిలాజాలు అంటారు. భూమి మీద ప్రతి ఖండంలోనూ మనకు శిలాజాలు లభిస్తాయి. అవి కొన్ని కోట్ల సంవత్సరాల కిందట రూపొందినవి మొదలుకొని, కొన్నివేల సంవత్సరాల కిందట రూపొందినవిదాకా ఉండవచ్చు. ఇంకా తక్కువ వయసువీ ఉండవచ్చు. కొన్ని కొన్ని సందర్భాలలో కొన్నిజీవుల శరీరాలు గాని, వాటి శరీర భాగాలుగాని బురద, ఇసుక, మట్టి, జిగురు, మంచు వంటి పదార్థాలలో కూరుకుపోతాయి. కాలం గడిచేకొద్దీ ఆ జీవి శరీరంపై ఆ పదార్థం తాలూకు మరిన్ని పొరలు ఏర్పడతాయి. ఓ పక్క ఈ పొరలు గట్టిపడి శిలగా రూపొందుతూ ఉంటే, మరోపక్క లోపల కూరుకుపోయిన జీవి శరీరంలో ఎన్నో మార్పులుచేర్పులు వస్తాయి. వాటి ఎముకల లోపలిభాగంలో పదార్థాలు క్రమక్రమంగా కరిగిపోయి, వాటిస్థానంలో (నీటి ద్వారా) ఇతర ఖనిజాలు వచ్చి చేరుతుంటాయి. ఏమైతేనేం చివరికి అచ్చం అసలు జీవి ఆకృతినే పోలి ఉండే ఓ పదార్థంలాంటి నిర్మాణం రూపొందుతుంది. దీనినే మనం శిలాజం అంటున్నాం. ఇదిమాకారంలో మాతృ జీవినే పోలి ఉన్నప్పటికీ రసాయనికంగా మాత్రం దాదాపుగా ఓ శిలలాగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో జంతువుల పాదాలు, దంతాలు, గోళ్లు, వంటి వాటిముద్రలు కూడా శిలాజాలుగా రూపొందుతాయి. వీటిని అధ్యయనం చేయడం ద్వారా ఒకప్పుడు నివసించిన జీవుల గురించి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు.

కింద ఉన్న మష్రూమ్ బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి.

కనుక్కోండి జవాబు: 3



గుర్తించండి

కింద ఉన్న బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

raft	d	q	s	m	l	a	p	w	z
palm	e	r	h	z	i	r	l	t	s
jewel	c	i	o	l	c	e	j	n	w
shovel	a	t	v	e	o	g	s	a	o
ginger	l	f	e	w	t	n	h	h	i
oyster	k	a	l	e	n	i	z	p	q
necklace	c	r	l	j	s	g	b	e	y
elephant	e	o	y	s	t	e	r	l	z
	n	f	p	e	c	n	f	e	c

ఏవి ఎన్ని? – లెక్కించండి



మీకు తెలుసా?


1867లో రష్యా నుంచి అలాస్కాను అమెరికా 7.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది



అమెరికాలో పొగతాగే వారికన్నా వారిపక్కనున్న కారణంగా ఏటా మరణిస్తున్నవారి సంఖ్య 50,000



చుక్కలు కలపండి.. రంగులు వేయండి



జిల్లాలో సాఫ్ట్‌వేర్ రంగం అభివృద్ధి

ఈవెంట్స్ కంపెనీ చైర్మన్ ప్రియా కొర్రపాటి



మాట్లాడుతున్న ఈవెంట్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ చైర్మన్ ప్రియా

నెల్లూరు (అర్బన్) : పారిశ్రామికంగా ఎదుగుతున్న నెల్లూరు జిల్లాలో సాఫ్ట్‌వేర్ రంగం అభివృద్ధికి చేయూత నిస్తానని ఈ వెంట్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ వ్యవస్థాపక చైర్మన్ ప్రియా కొర్రపాటి తెలిపారు. ఆమె శనివారం రామలింగాపురంలోని సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను అమెరికాలో అనేక ఏళ్లు సాఫ్ట్‌వేర్ రంగంలో పని చేశానన్నారు. అమెరికా నుంచి వచ్చాక హైదరాబాద్‌లో బ్రాంచ్‌ని స్థాపించామన్నారు. రాష్ట్రం విడిపోయాక ప్రభుత్వం విశాఖపట్నం, విజయవాడలో కంపెనీలు స్థాపించేందుకు సహకరిస్తామని చెప్పినప్పటికీ పుట్టిన గడ్డ నెల్లూరులో తాను ఈ ఏడాది జనవరిలో ఈవెంట్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ స్థాపించానన్నారు. ఆస్పత్రులకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశామన్నారు. తమ కంపెనీ అమెరికాలోని 15 కంపెనీలతో అనుబంధంగా పనిచేస్తుందన్నారు. ఇప్పటికే 50 మందికి ఉద్యోగాలు కల్పించామని, మరో 50 మందికి కూడా కల్పించబోతున్నామన్నారు. ఆధునిక వైద్య విధానాలకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎంబీఏ, ఎంసీఏతో పాటు సాఫ్ట్‌వేర్ కోర్సులు చేసిన వారికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. రూ.9 వేల నుంచి రూ.1.5 లక్షల వరకు నెల వేతనం వచ్చే విధంగా ఇతర దేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు.

19న జిల్లా సబ్‌జూనియర్ టెన్నికాయిట్ జట్ల ఎంపిక

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాలబాలికల చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా జట్లు ఎంపికను ఈ నెల 13న గూడూరు మండలం కొండగుంట జెడ్పీ పాఠశాల మైదానంలో ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా టెన్నికాయిట్ కార్యదర్శి పీవీ నరసయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు అనంతపురం జిల్లా కదిరిలో రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ చాంపియన్ షిప్ పోటీలు జరుగుతాయన్నారు. ఈ ఎంపికల్లో పాల్గొనే వారు 01–04–2003 తర్వాత జన్మించిన బాలబాలికలు వయస్సు, ఆధార్ ధ్రువపత్రాలు, 4 ఫొటోలతో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 9441372418 నంబరులో సంప్రదించాలని కోరారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

నెల్లూరు (సెంట్రల్) : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని కేవీఆర్ పెట్రోలుబంక్ సమీపంలోని నేషనల్ హ్యూమానిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు కేఎస్‌కేఎం బాబు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్‌తో పాటు ఉచితంగా కంప్యూటర్‌ను అందజేస్తామన్నారు. ఆసక్తి గల వారు ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకుని హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు 79930 66312 నంబరులో సంప్రదించాలని కోరారు.

ఇన్‌చార్జ్ జేసీగా వెంకటసుబ్బారెడ్డి

నెల్లూరు (అర్బన్) : జేసీ ఇంతియాజ్ అహ్మద్ హజ్ యాత్రలో భాగంగా ఆదివారం నుంచి 25 రోజుల పాటు సెలవులో ఉండనున్నారు. ఆయన తిరిగి బాధ్యతలు చేపట్టే వరకు ఆయన స్థానంలో జేసీ –2 వెంకటసుబ్బారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

నెల్లూరు ఆలౌట్

కడప స్పోర్ట్స్ : కడప నగరంలోని కేఎస్‌ఆర్‌ఎం క్రీడా మైదానంలో 34 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన నెల్లూరు జట్టు 58.3 ఓవర్లలో 88 పరుగులు చేసి ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా రెండో రోజు ఆటముగిసే సమయానికి 61 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేసింది. జట్టులోని సుశాంత్ 59, పవన్ 52 పరుగులు చేశారు. దీంతో కృష్ణా జట్టు 84 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది. దీంతో రెండో రోజు ఆట ముగిసింది.


సాక్షి ఆటో షోను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న కలెక్టర్ ముత్యాలరాజు, డీటీసీ శివరామ్‌ప్రసాద్, తదితరులు


లక్కీ డిప్ వేస్తున్న బాలిక




స్టాళ్లను తిలకిస్తున్న కలెక్టర్


కారు టెస్ట్ డ్రైవ్ చేస్తున్న కలెక్టర్ ముత్యాలరాజు


లక్కీడిప్ వేస్తున్న డీటీసీ శివరామ్‌ప్రసాద్


వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాళ్లు



ఆటో షోలో జోష్



- 'సాక్షి' మెగా ఆటో షోకు విశేష స్పందన
- గంట గంటకూ లక్కీ డ్రా
- నేటితో ముగియనున్న షో

నెల్లూరు(సెంట్రల్)/ (బారకాసు): సాక్షి ఆధ్వర్యంలో నగరంలోని వీఆర్సీ మైదానంలో ఏర్పాటు చేసిన మెగా ఆటో షోకు విశేష స్పందన లభించింది. కలెక్టర్ ముత్యాలరాజు, డీటీసీ శివరామ్‌ప్రసాద్ శనివారం ప్రారంభించారు. వివిధ కంపెనీలకు చెందిన 14 స్టాళ్లను ఏర్పాటు చేశారు. స్టాళ్లను పరిశీలించిన కలెక్టర్ కార్లు, బైక్‌ల వివరాలను కంపెనీల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ప్రముఖ కంపెనీల వాహనాలను ఒకే చోటకు చేర్చి ఆటో షోను ఏర్పాటు చేసినందుకు సాక్షిని కలెక్టర్ అభినందించారు. ఆటో షో ద్వారా ప్రభుత్వోద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఆటో షోల ఏర్పాటు వల్ల వాహనాలను కొనుగోలు చేయాలనుకునే వారికి ఎంతో సౌలభ్యంగా ఉండటమే కాకుండా వారికి సమయం ఆదా అవుతుందని చెప్పారు.

బైక్ కోసం రెండు రోజులు తిరిగా..

తన సతీమణికి బైక్ కొనాలని నగరంలోని బైక్ షోరూమ్‌లలో రెండు రోజుల పాటు తిరిగి వాటి కొటేషన్స్, వివరాలను తెలుసుకోవాల్సి వచ్చిందని కలెక్టర్ చెప్పారు. సాక్షి ఏర్పాటు చేసిన ఆటో షోల వల్ల అన్ని వాహనాలు ఒకే చోట ఉంటాయని, వీటి వివరాలను తెలుసుకొని వాహనాలను ఎంపిక చేసుకోవచ్చని వివరించారు.

అందరికీ ఉపయోగం

ప్రముఖ కంపెనీల వాహనాలు, వివిధ మోడళ్లను ఒకే చోటకు చేర్చేలా సాక్షి ఆధ్వర్యంలో ఆటో షోను ఏర్పాటు చేయడం సంతోషకరమని డీటీసీ శివరామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. వాహనాలను నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తే ఎంతో మంచిదన్నారు. హెల్మెట్, సీట్ బెల్టు, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

పాల్గొన్న ప్రముఖ కంపెనీలు

భార్గవి ఆటోమొబైల్స్ మారుతి సుజుకి, భార్గవి నెక్సా, ఏఎం రెడ్డి హీరో, లక్ష్మీప్రసన్న హోండా, కున్ హ్యూందాయ్, షిర్డీషా హోండా, రాయల్ ఎన్‌ఫీల్డ్ రిషి మోటర్స్, ఎక్స్‌ప్రెస్ హోండా, అరుణా కార్స్ టాటామోటర్స్, భార్గవి మారుతి సుజుకి క్యారియర్, అరుణా మోటర్స్ రెనాల్ట్, లక్ష్మీ ఫోర్డ్, అరుణా ట్రక్స్, అశోక్ లైలాండ్, లక్కీ నిసాన్ కంపెనీలు వారి కొత్త మోడళ్ల వాహనాలతో స్టాళ్లను ఏర్పాటు చేశారు. రవాణా శాఖ అధికారులు సీతారామిరెడ్డి, బాలమురళీకృష్ణ, ఆదినారాయణ, సాక్షి తిరుపతి ఆర్ఎం సుబ్బారెడ్డి, ప్రకటనల విభాగ డీజీఎం రంగనాథ్, సాక్షి నెల్లూరు బ్రాంచ్ మేనేజర్ శివకుమార్, యాడ్స్ మేనేజర్ కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


కారెక్కి.. బైక్ నడిపి కలెక్టర్ సందడి

నిత్యం ప్రజాసమస్యలతో బిజీగా ఉండే కలెక్టర్ ముత్యాలరాజు కారు డ్రైవింగ్ సీట్లో కూర్చున్నారు. అదే విధంగా రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనమెక్కి సరదా చేశారు. చాలా ధర గల వాహనాలను కొనుగోలు చేసిన వారు ఎంతో జాగ్రత్తగా చూసుకోవాల్సి వస్తుందేమోనని చమత్కరించారు.

లక్కీ డ్రా విజేతలకు బహుమతులు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): సాక్షి మెగా ఆటో షోకు హాజరైన వారికి సిరికళ వెడ్డింగ్‌మాల్ నెల్లూరు వారు గిఫ్ట్ కూపన్లను అందించారు. దీనికి సంబంధించి శనివారం తీసిన డ్రాలో విజేతలకు బహుమతులను అందజేశారు. షరీఫ్, జిలానీబాషా, సుమంత్‌రెడ్డితో పాటు పలువురికి బహుమతులను అందజేశారు.

ఇదో శుభపరిణామం



మహా నగరాల్లోనే ఇలాంటి మెగా ఆటో షోలను ఏర్పాటు చేస్తుంటారు. సింహపురిలో సాక్షి ఆధ్వర్యంలో కార్లు, బైక్‌ల మెగా షోను నిర్వహించడం శుభపరిణామం. మా స్టాల్లో ప్లెజర్, డ్యూయెట్, య్యాస్ట్రో కొనుగోలు చేసిన వారికి రూ.రెండు వేల విలువగల యాక్సెసరీస్ ఉచితం. మోటార్‌బైక్ కొన్న వారికి రూ.900 విలువగల యాక్సెసరీస్, హెల్మెట్ ఉచితం.

– బాలసుబ్రహ్మణ్యం, సేల్స్ మేనేజర్, ఏఎం రెడ్డి ఆటో ఏజెన్సీస్

కస్టమర్లకు ఉపయోగకరం



ఇలాంటి ప్రదర్శనలకు వస్తే కొనాలనుకునే వాహనాల గురించి అన్ని విషయాలను తెలుసుకోవచ్చు. షోరూమ్ వారు కస్టమర్లకు సహాయకరంగా ఉంటారు.

– ఈశ్వర్, డైరెక్టర్, భార్గవి నెక్సా

మహిళలకు ఎంతో ఉపయోగం



ఆటో మెగా షో వల్ల మహిళలకు ఎంతో ఉపయోగం ఉంటుంది. ప్రదర్శనతో అనేక చోట్ల తిరగాల్సిన అవసరం లేకుండానే కావాల్సిన వాహనాన్ని ఎంపిక చేసుకొని కొనుగోలు చేసుకోవచ్చు. షైన్ ఎస్పీ, షైన్ లివో, డ్రీమ్ యుగా వాహనాల కొనుగోల్లో రూ.రెండు వేల తగ్గింపు. డ్రీమ్ లియో, హార్నెట్ నావి వాహనాలను ప్రత్యేక మెగా డిస్కౌంట్‌లో విక్రయిస్తున్నాం.

– హరిప్రియ, షోరూమ్ మేనేజర్, లక్ష్మీప్రసన్న హోండా

ప్రదర్శనతో వెంటనే స్కూటీని కొనగలిగా



అనేక కంపెనీలకు సంబంధించిన కార్లు, బైక్‌లను ప్రదర్శనలో ఉంచడంతో నచ్చిన స్కూటీని వెంటనే కొనగలిగాను. లేకపోతే ఎన్ని షోరూమ్‌లు తిరగాల్సి వచ్చేదో. ప్రదర్శన ఎంతో ఉపయోగపడింది.– నిఖిత, డిగ్రీ విద్యార్థి

మంచి అవకాశం



ఒకే చోట అనేక కంపెనీలకు సంబంధించిన కార్లు, బైక్‌ల ప్రదర్శనను ఏర్పాటు చేయడం ప్రజలకు మంచి అవకాశం. వినియోగదారులకు ఇబ్బంది లేకుండా సాక్షి మంచి ఆలోచనతో ఇలాంటి మెగా ఆటో షోను నిర్వహించడం సంతోషకరం.

– అమరావతి కృష్ణారెడ్డి

అందరికీ ఉపయోగకరం



వీఆర్సీ మైదానంలో ఏర్పాటు చేసిన మెగా ఆటో షోను చూస్తుంటే చాలా సంతోషం కలుగుతోంది. ఇలాంటి ప్రదర్శనలు అందరికీ ఉపయోగకరంగా ఉంటాయి. ఇలాంటి వాటిని అప్పుడప్పుడు నిర్వహిస్తుంటే ఇంకా బాగుంటుంది.

– నిర్మల నరసింహారెడ్డి

ఒకే దగ్గర అన్ని విషయాలు తెలుస్తాయి



ప్రదర్శన వల్ల పలు కంపెనీలకు చెందిన కార్లు, బైక్‌లకు సంబంధించిన విషయాలు తెలుస్తాయి. ఇలాంటి షోలతో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

– వీరపరెడ్డి నరసింహారెడ్డి


శ్రమ పడాల్సిన అవసరం లేదు



కారు లేదా బైక్‌ను కొనుగోలు చేయాలంటే వారం పాటు తిరిగితే గానీ ఎంపిక చేసుకోలేము. సాక్షి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఆటో షోతో శ్రమ తగ్గింది.

– హరికృష్ణ

ఎంపిక చేసుకునేందుకు అందుబాటులో ఉంది



ప్రజలు తమకు ఏ మోడల్ కారు, ఏ మోడల్ బైక్ కావాలనుకున్నా ఎంపిక చేసుకుందుకు అందుబాటులో ప్రదర్శన ఉంది. శ్రమపడాల్సిన అవసరం లేకుండానే తక్కువ సమయంలోనే ఎంపిక చేసుకునేందుకు అవకాశం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ప్రత్యేక స్కీమ్ కల్పించాం. దీని ద్వారా రూ.రెండు వేల ఆఫర్ ఇస్తున్నాం. తక్కువ డౌన్ పేమెంట్‌తో కొనుగోలు చేసే అవకాశం ఉంది. ముత్తూట్, హెచ్‌డీఎఫ్‌సీ ఫైనాన్స్‌కు ప్రాసెసింగ్ ఫీజు లేదు.

–మోహన్‌రెడ్డి, నెట్‌వర్క్ మేనేజర్, షిర్డీషా హోండా

అవగాహన వస్తుంది



మోటార్ వాహనాలను కొనాలనుకునే వారు ఇలాంటి ప్రదర్శనలకు వచ్చి తిలకిస్తే వాటిపై అవగాహన వస్తుంది. ఒకే చోట పలు కంపెనీల కార్లు, బైక్‌లను స్టాళ్లలో ఉంచడం అందరికీ అనుకూలంగా ఉంటుంది. ఆటో షో ముగింపు సందర్భంగా ఆదివారం మారుతీ సుజుకి షోరూమ్‌లో ప్రత్యేక రాయితీలను కల్పించనున్నాం. భార్గవి ఆటోమొబైల్స్ స్టాల్లో మారుతి కమర్షియల్ వెహికల్స్ అందుబాటులో ఉన్నాయి.

– రవికుమార్, సీజీఎం, భార్గవి ఆటోమొబైల్స్

విక్రయాలు పెరిగే అవకాశం



మెగా ఆటో షోలతో అనేక మంది ఇక్కడికి వచ్చే అవకాశం ఉంది. దీంతో తమ వాహనాల విక్రయాలు పెరిగే అవకాశం ఉంది. ఇలా ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. మా స్టాల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను బుక్ చేసుకున్న వారికి రూ.రెండు వేల విలువజేసే హెల్మెట్ ఉచితం. తక్కువ డౌన్ పేమెంట్‌తో బుల్లెట్‌ను సొంతం చేసుకోవచ్చు.

– సాయికృష్ణ, సేల్స్ ఎగ్జిక్యూటివ్, రిషి మోటార్స్

మెగా ఆటో షో ఏర్పాటు చాలా మంచిది



మెగా ఆటో షో ఏర్పాటు చేయాలనే ఆలోచన చాలా మంచిది. దీని వల్ల షోరూమ్‌ల యాజమాన్యాలు, అటు కస్టమర్లకు అన్ని విధాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇంతటి మంచి ఆలోచన చేసిన సాక్షికి ధన్యవాదాలు. తమ స్టాల్లో టూర్(వీటీయూవీ)300, కేయూవీ 100, ఎస్‌యూవీ వాహనాలను రూ.40 వేలు, రూ.65 వేలకు ఆఫర్లలో ఇస్తున్నాం.

– నరేష్, సేల్స్ మేనేజర్, బాలాజీ ఏజెన్సీస్ అండ్ ఇండస్ట్రీస్